

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 8 | ఆగస్టు | 2025 | పేజీలు : 19


# వరలక్ష్మీ నమోస్తుతే



రావమ్మా వరలక్ష్మీ రావమ్మా

నేడు వరలక్ష్మీ వ్రతం

వరుస పండుగలతో సందడి

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఆగస్టు 07, మేజర్ న్యూస్....**

శ్రావణ మాసంలో రెండో శుక్రవారం సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మహిళలు వరలక్ష్మీ వ్రతం ఆచరించడానికి సర్వం సిద్దం చేసుకున్నారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మహిళలు వరలక్ష్మీ వ్రతం జరుపుకోనున్నారు. శ్రావణ మాసం శుక్రవారం రోజు జరుపుకునే వరలక్ష్మీ వ్రతం అనేది భారతీయ సాంప్రదాయాల్లో అత్యంత పవిత్రమైన పూజ ఆచారమని పండితులు తెలిపారు. తమ కుటుంబం క్షేమంగా ఉండాలని, ఐశ్వర్యం వెల్లివిరియాలని అమ్మ వారిని ప్రార్థిస్తూ పూజలు చేస్తారు. కుటుంబ క్షేమం, ఆయురారోగ్యాలు, సంపద తదితర కోరికలతో లక్ష్మీదేవిని పూజించే ఈ మిగతా 2లో..



## రియల్ ఎస్టేట్ బ్రోకర్ గా సీఎం రేవంత్‌రెడ్డి

కాళేశ్వరం ప్రాజెక్టు పై అసత్య ఆరోపణలు

దేవాదుల థర్డ్ ఫేస్ పనులు పూర్తి చేయాలి... హైడ్రా తో హైదరాబాద్‌ను ఆగం చేశారు

రైతు బంధు లేదు..రైతు భీమా లేదు... ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుతున్నారు

మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకట రమణా రెడ్డి, తాటికొండ రాజయ్య




8 లో


## జాతీయ రహదారిపై కూలిపోయిన వంతెన

స్తంభించిన రవాణా

వాహనాలను దారిమళ్లిస్తున్న పోలీసులు

తృటిలో తప్పిన ప్రాణాపాయం

గుత్తేదారు నిర్లక్ష్యమే కారణమా



ములుగు సూర్యప్రతినిధి/మల్లంపల్లి ఆగస్టు 7 (మేజర్ న్యూస్): ములుగు జిల్లాలోని మల్లంపల్లి గ్రామ సమీపంలో గల జాతీయ రహదారి పైనున్న భారీ వంతెన గురువారం రాత్రి అకస్మాత్తుగా కూలిపోయింది. నిత్యం వేలాది వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ వంతెన అకస్మాత్తుగా కూలిపోవడం, ఈ ప్రమాదంలో మిగతా 3లో..

## పసిపాపను బలి గొన్న ఓ వైద్యుడు

- పరిస్థితి విషమించి చిన్నారి మృతి
- ప్రథమ చికిత్స కేంద్రం వద్ద బంధువుల ఆందోళన



2 లో

ప్రజలు కోరిన విధంగా సమాచార హక్కు చట్టం క్రింద

## సమాధానం అందించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి చంద్రశేఖర్ రెడ్డి



2 లో



రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి

## అన్ని ఏర్పాట్లు సిద్ధం

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా నేడు ఇండ్ల పంపిణీకి ఏర్పాట్లు



## రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 07, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ బాలసముద్రం లోని రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని రెండు పడక గదుల ఇండ్లను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలసముద్రంలోని రెండు పడక గదుల ఇండ్లను లబ్ధిదారులకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేయనున్నామని, ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సిద్ధం చేయాలని అన్నారు. బ్లాక్ ల వారీగా తాగునీరు, విద్యుత్తు, శానిటేషన్ సమస్యలను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, గృహ నిర్మాణ శాఖ పిడి సిద్ధార్థ నాయక్, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పసిపాపను బలి గొన్న ఓ వైద్యుడు




మరిపెడ,ఆగస్టు 07,మేజర్ న్యూస్(సూర్య):ఓ ప్రథమ చికిత్స కేంద్రం నిర్వాహకుడి వచ్చిరాని వైద్యం చిన్నారి ప్రాణం బలిగొంది.అయింట్ మెంట్,గోలీలు మింగిందని తీసుకువస్తే చికిత్స చేసి బాలిక మృతికి కారణమైయ్యాడు.ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామంలో గురువారం జరిగింది.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం..ఉల్లేపల్లి గ్రామానికి చెందిన కొలిచెల్మ మల్సూరు,మహేశ్వరి దంపతులకు ఓ కుమారుడు ఓ కుమార్తె కుమార్తె కొలిచెల్మ మనిదీప(3) కలరు.అయితే చిన్నారి వరసకు సోదరుడు అయిన వ్యక్తికి గాయమైతే మందులు తెచ్చి ఇంట్లు ఉంచారు.కాగా చిన్నారి ఆడుకుంటూ వెళ్లి ట్యాబెలెట్స్ మింగి,అయింట్ మెంట్ తిన్నది.గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన మరిపెడ మున్సిపాలి కేంద్రంలోని రవి ప్రథమ చికిత్స కేంద్రానికి తీసుకొచ్చారు.పాపను పరీక్షించిన ఆర్ఎంపీ రవి ఏం పర్వాలేదంటూ చికిత్స చేసి బుధవారం సాయంత్రం ఇంటికి పంపించగా,రాత్రి 10 గంటలకు మరోమారు చిన్నారి చికాకు చేయగా కుటుంబసభ్యులు సదరు ఆర్ఎంపీ రవికి కాల్ చేయగా క్లినిక్ తీసుకురమ్మన్నాడు. మళ్లీ చిన్నారికి ఇంజక్షన్ వేసి రాత్రి సుమారు 10గంటలకు ఇంటికి పంపారు. తెల్లవారుజామున చిన్నారికి ఉలుకు పలుకు లేకపోవటంతో తల్లిదండ్రులు మళ్లీ తీసుకురాగా పరిస్థితి విషమించిందని ఖమ్మం తీసుకువెళ్లమని ప్రయివేటు వాహనం పురమాయించి ఉదయం 8గంటలకు పంపగా మార్గమధ్యంలో పాప మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. క్లినిక్ వద్ద కుటుంబసభ్యుల ఆందోళన..మూడు మార్లు చికిత్స చేసిన రవి నిర్లక్ష్యం వల్లే పాప మరణించిందని ఆగ్రహంతో కుటుంబసభ్యులు బంధువులు ప్రథమ చికిత్స కేంద్రం వద్ద నిరసనకు దిగారు.వైద్యం రాకపోతే ముందే చెప్పాలని వచ్చిరాని వైద్యం చేసి పాప ప్రాణాలతీశాడంటూ రవిపై దాడికి యత్నించారు. విషయం తెలుసుకున్న పోలీసులు క్లినిక్ వద్దకు చేరుకుని కుటుంబసభ్యులకు నచ్చజెప్పి ధర్న విరమింప జేశారు.

# వరలక్ష్మీ నమోస్తుతే

మొదటి పేజీ తరువాయి..

వ్రతానికి ప్రత్యేక స్థానంఉంది.వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మహిళలు పసుపు తుంపలతో వరలక్ష్మీ అమ్మ వారి రూపాన్ని ఏర్పాటు చేస్తారు.పూర్ణ కుంభం, హారతులతో పూజ నిర్వహిస్తారు. పుష్పాలు, నైవేద్యాలతో పూజ చేయడం , వరలక్ష్మీ వ్రత కథ వినడం, తలంబ్రాలు, ప్రసాదం పంపిణీ చేస్తారు. ఈ వ్రతాన్ని భక్తితో ఆచరించే వారికి లక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుందని పురాణాలు చెపుతున్నాయని మహిళలు పేర్కొంటున్నారు. వరాలిచ్చే లక్ష్మీ అమ్మ వారిని పూజించే ఈ పవిత్ర వ్రతం సంపదకే కాదు సంస్కృతికి ప్రతీక అని వేద పండితులు తెలిపారు.



ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సందడి నెలకొంది.



### వరుస పండుగలతో...

వరుస పండుగలతో ఉమ్మడి జిల్లా కేంద్రాలతో పాటు గ్రామాలలో సందడి నెలకొంది. శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలు వరలక్ష్మీ వ్రతం జరుపుకోనున్నారు. అలాగే మరుసటి రోజుశనివారం రాఖీ పౌర్ణమి వచ్చింది. దీంతో వ్రతానికి కావాల్సిన పండ్లు, గాజులు, దేవతామూర్తుల పటాలతో పాటురాఖీల కొనుగోలతో మహిళలు నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా



## ప్రజలు కోరిన విధంగా సమాచార హక్కు చట్టం క్రింద
# సమాధానం అందించాలి

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 07, మేజర్ న్యూస్ సూర్య: ప్రజలు కోరిన విధంగా సమాచార హక్కు చట్టం కింద సమాధానం అందించాలని తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ ల ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం ను రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి చంద్రశేఖర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు.అంతకుముందు జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, మొహిసిన పర్వీన్, బోరెడ్డి అయోధ్య రెడ్డి, వైష్ణవి మేర్ల కు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డి.సి.పి. రాజమహేంద్ర నాయక్ అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ లు పూల బోకేలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వన మహోత్సవం ను పురస్కరించుకొని మొక్కలు నాటారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు కోరిన విధంగా సమాచారం అందించాల్సి ఉంటుందన్నారు. ఆర్టిఐ క్రింద ప్రజలు కోరిన సమాచారం అందించడంలో ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించారు.సిబ్బంది ధైర్యంగా ఉండాలని ఆర్టిఐ కి భయపడరాదన్నారు.జాప్యం చేస్తేనే ఇబ్బందులు ఎదురవుతాయని ,30 రోజు గడువు ఉంటున్నందున ఇచ్చేందుకు కృషి చేయాలన్నారు.తక్కువ సమాచారం ఉంటే త్వరగా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.సమాజంలో జవాబుదారీ తనం పెంచేందుకు పారదర్శకత తో పనిచేసే విధంగా సమాచార హక్కు చట్టం రూపొందించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రిజిస్టర్ లను నిర్వహించాలన్నారు. అదే విధంగా మూడు నెలలకు ఆరు నెలలకు ఇచ్చే నివేదికలను నిర్ణీత సమయానికి అందజేయాలన్నారు. ప్రజలు అందించిన దరఖాస్తులు సమగ్రంగా చదివి అర్థం చేసుకోవాలని, తెలియని విషయాలను తెలుసుకోవాలన్నారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ఇనుగుర్తి మండల కేంద్రంలో ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఆకస్మిక తనిఖీలు

**సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల వంట సిబ్బందిపై కలెక్టర్ ఫైర్**


**విద్యార్థులకు కచ్చితంగా మెనూ ప్రకారం భోజనం పెట్టాలి**

**ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలి**

**భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి**

**రైతులకు యూరియా,డిఎపి కొరత లేకుండా చూసుకోవాలి**

**మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**



ఇనుగుర్తి, ఆగస్టు 07, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎంపీడీవో,తహసిల్దార్, కార్యాలయాలు, ఫర్టిలైజర్ షాప్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లను మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధానంగా హెల్త్,ఎడ్యుకేషన్,న్యూట్రిషన్,సానిటేషన్,రైతులకు సంబంధించి ఎరువుల నాణ్యత, ప్రజలకు సత్వరమైన సేవలు పై ప్రత్యేక దృష్టి పెట్టి పారదర్శకంగా కార్యకలాపాల నిర్వహణకు శ్రీకారం చుట్టిందని అందులో భాగంగానే క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరు వారికి కేటాయించిన విధులను క్రమం తప్పకుండా చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్ల వారీగా సీజనల్ వ్యాధులు





ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని అవసరమున్న చోట వైద్య శిబిరాలు నిర్వహించాలని, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్లకు అందుబాటులో వైద్యులు ఉండాలని, ప్రతి ఒక్కరి ఆరోగ్య నివేదికలు సిద్ధం చేయాలని,సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని,రానున్న రోజుల్లో నిర్వహించే నూలు పురుగు దినోత్సవం, బోదకాలు నివారణ కార్యక్రమం మందుల పంపిణీ షెడ్యూల్ ప్రకారం సంబంధిత సిబ్బందితో విజయవంతం చేయాలని ఆదేశించారు.ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది హాజరు,మందుల స్టాక్ వివరాలను తనిఖీ చేశారు.ఎంపీడీవో, తాహసిల్దార్ కార్యాలయాల ను తనిఖీ చేసి భూభారతి ఫైళ్ళ నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల ఫైల్లు, పౌరులకు అందే సేవలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని వారికి సూచించిన ప్రకారం సేవలు అందించాలని ఆదేశించారు.మండల కేంద్రంలోని కిషన్ నాయక్ అగ్రి



మాల్ సీడ్స్, స్టాక్, తనిఖీ చేశారు.రైతులకు అందుబాటులో విత్తనాలు, ఎరువులు, మందులు, ఫర్టిలైజర్స్ తదితర స్టాకును అందుబాటులో ఉంచాలని నాణ్యమైన విత్తనాలను అందించాలని, రైతు వివరాలు సేకరించి ఆన్లైన్ ద్వారా మాత్రమే ఫర్టిలైజర్స్ అమ్మకాలు జరపాలని, సూచించారు.జిల్లాలో డిమాండ్ కు అనుగుణంగా రైతులకు కావలసిన యూరియా, డిఏపి, తదితర ఫర్టిలైజర్స్ అందుబాటులో ఉన్నాయని రైతుల వివరాల ద్వారా ఇప్పటికే సిద్ధంగా ఉంచడం జరిగిందని అన్నారు.నిత్యం వ్యవసాయ శాఖ అధికారులు విస్తరణ అధికారులు సంబంధిత టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలని సూచించారు.కల్తీ ఎరువులు, ఫర్టిలైజర్స్ అమ్మకాలు జరిపితే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలను వారిని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ సానిటేషన్ లపై దృష్టి పెట్టినందున,అందుకు అనుగుణంగా వసతి గృహంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని నాణ్యమైన రుచికరమైన వేడి వేడి ఆహారాన్ని అందించాలని భోజనం తయారు చేసే సిబ్బంది తలకి బౌ ఫంట్ క్యాప్ లేకపోవడంతో వారిపై మండిపడ్డారు.భోజనం తయారు చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ భోజనాన్ని వడ్డించాలని సూచించారు పిల్లలకు షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థినిల యొక్క ఆరోగ్య,మానసిక స్థితిగతులను పరిశీలిస్తూ ఉండాలన్నారు.అవసరం ఉన్నచోట మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ టీ.రంగిణి, ఇన్చార్జ్ ఎంపీడీవో గురిజాల హరిప్రసాద్, మెడికల్ ఆఫీసర్ సురేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎస్కే బషీర్, వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అమెరికా డల్లాస్ లో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి హాజరైన సింగపురం ఇందిర



స్టేషన్ ఘనపూర్, ఆగస్టు07,మేజర్ న్యూస్(సూర్య):యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దేశంలోని టెక్సాస్ రాష్ట్రంలోని డల్లాస్ సిటీ లో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ వారు నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిరాతో పాటు ఆమె కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఇందిరాను వారు శాలువాలతో సన్మానించారు. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ స్థితిగతుల గురించి చర్చించుకున్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, రాష్ట్రంలో పార్టీ మరింత బలపడడానికి మరి ఇతర అంశాలపై మాట్లాడారు. తాను ఇంచార్జిగా నిర్వహిస్తున్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై కూడా చర్చించారు.ఈ సమావేశంలో తాజా పరిస్థితులపై పార్టీ అధినేత మల్లికార్జున్ ఖర్గే కులోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కలిసి వివరించాలని నిర్ణయించారు అదేవిధంగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఇందిరా వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సౌత్ వెస్ట్ ప్రెసిడెంట్ గురుదేవ్,కన్వీనర్ నీరజ్ ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ అచ్యుత్,జనరల్ సెక్రటరీ రమణారెడ్డి, కోశాధికారి కంచర్ల భగీరథ,టిపిసిసి సభ్యులు సూర్యోదే రాహుల్,భాగ్యనగర్ వేణు, శ్రీధర్,యువనాయకుడు సింగపురం ఇమానియేల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై కూలిపోయిన వంతెన

మొదటి పేజీ తరువాయి..

ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడంతో ప్రజలు అధికారి యంత్రాంగం ఊపిరిపించుకున్నారు. జాతీయ రహదారి పనులు గత కొంతకాలంగా కొనసాగుతున్నాయి. ఫోర్వే లైను పనులు చేపడుతున్న గుత్తేదారు రోడ్డు నిర్మాణంలో, నూతన వంతెన నిర్మాణంలో తీసుకోవాల్సిన కనీస ప్రమాణాలను, నిబంధనలు పట్టించుకోకపోవడం వల్లే వంతెన కూలిపోయింది అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నూతన వంతెన నిర్మాణం జరుగుతున్న క్రమంలో పాత వద్దకు సపోర్టుగా ఎలాంటి నిర్మాణం చేపట్టకుండానే పెద్ద పెద్ద వాహనాలతో నూతన వంతెన పనులు చేపట్టడం వల్లే వంతెన కూలిపోయింది అని విమర్శలు వినిపిస్తున్నాయి. జాతీయ రహదారి అధికారుల సైతం ఏలాంటి రక్షణ చర్యలు చేపట్టకుండానే పనులకు ఎలా అనుమతించారని ఆరోపణ వెలివేస్తున్నాయి. కాగా ఈ ప్రమాదంలో విషయం తెలుసుకొని పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి



చేరుకొని భారీ కేడ్లు ఏర్పాటు చేసి వాహనాలను దారి మళ్లించారు. వరంగల్ వెళ్లే వాహనాలను ములుగు నుండి అబ్బాపూర్ రేగొండ పరకాల గుడిపాడు మీదుగా వాహనాలను దారి మళ్లించారు.







స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు

## పటిష్ట ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఆగస్టు 7, మేజర్ న్యూస్ సూర్య: స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ సంధ్యారాణితో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన ఉదయం ఖిలా వరంగల్లోని ఖుష్ మహల్ మైదానంలో నిర్వహించే వేడుకల్లో జండా వందన కార్యక్రమాన్ని అవసరమైన అన్ని ఏర్పాట్లు, వేదికను అలంకరించాలని ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజా ప్రతినిధులు స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు ఇతర అతిధులకు వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు.తాగునీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ లో రైన్ ప్రూఫ్ టెంట్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు సంబంధించిన సాధించిన ప్రగతిని చాటి చెప్పాలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాళ్లను, ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగేలా సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారి ను ఆదేశించారు. అంబులెన్స్ అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఆయా శాఖలలో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు ప్రతిపాదనలు గడువులోగా అందించాలన్నారు. సమావేశంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్ పి సిఈ ఓ రామిరెడ్డి, డిఎంహెచ్ఓ వెంకటరమణ, ఆర్ డి ఓ కౌసల్యాదేవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**జ్వరాలు ప్రబలిన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి**

**జిల్లాలో ఎలాంటి ఎరువుల కొరత లేదు**

**పాస్ బుక్ లేని రైతులకు ఆధార్ కార్డు**

**ప్రాతిపదికన ఎరువులు అందించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**చెల్పూర్ లో పిఏసిఎస్ ఎరువుల దుకాణం, ఆస్పత్రి ఆకస్మికతనికి**

గణపురం రూరల్ ఆగస్టు 07 మేజర్ న్యూస్ సూర్య: ప్రజలకు పూర్తిస్థాయి మెరుగైన వైద్యం అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం చెల్పూర్ గ్రామంలో కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో నడుస్తున్న ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా ఎంత ధరకు విక్రయిస్తున్నారో రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టాకు రిజిస్టర్లు, రోజువారీ నిల్వల వివరాలు పరిశీలించి సరైన విధంగా నిర్వహణ జరుగుతుందో లేదో తనిఖీ చేశారు. పట్టాలు లేని రైతులకు ఆధార్ కార్డు





నమోదు చేస్తూ ఎరువులు ఇవ్వాలని సూచించారు. ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అవసరం మేర కొనుగోలు చేసుకోవాలని తెలిపారు అనంతరం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, అందిస్తున్న వైద్య సౌకర్యాలను పరిశీలించారు. ఔషధాల నిల్వలు, రోగులకు ఇచ్చే సేవల పై సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు నాణ్యత పాటించాలని సూచించారు. ఎలాంటి వ్యాధులకు చికిత్స కు వస్తున్నారని వైద్యాధికారి ని అడిగి తెలుసుకున్నారు. జ్వరం ప్రబలిన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని ఇంటింటి సర్వే నిర్వహించి వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా లాబ్, మందుల గది, జనరల్ వార్డులను పరిశీలించారు. ప్రహరి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, వ్యవసాయ శాఖ ఏఓ ఐలయ్య, వైద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

భూభారతి దరఖాస్తుల పరిష్కారంపై ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్ష హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 07, మేజర్ న్యూస్ సూర్య: భూసమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో భూభారతి దరఖాస్తుల విచారణ, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా మండలాల తహసీల్దార్లను ఎన్నెన్ని దరఖాస్తులకు ఎన్ని నోటీసులు ఇచ్చారు, ఎన్ని విచారణ చేశారు, ఇప్పటివరకు ఎన్నింటిని పరిష్కరించారనే వివరాలను, ఒక్కరోజుకు ఎన్ని పరిష్కరిస్తున్నారు అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులలో విచారణ నిర్వహించి త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. ప్రతి రోజు కనీసం పది దరఖాస్తులపై విచారణ చేయించి తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

**ఆర్డీవో కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్...**

హనుమకొండ కుడా ఆఫీస్ సమీపంలోని హనుమకొండ ఆర్డీవో






కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సందర్శించారు. భూభారతి దరఖాస్తుల పరిష్కరించటానికి తీసుకుంటున్న చర్యలపై ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర అధికారుల తో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయాల నుండి ఆర్డీవో కార్యాలయానికి వచ్చే భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

# చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలి

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఆగస్టు 07, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సదుపాయాలను వినియోగించుకొని చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు..11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత శాఖ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ కొత్తవాడ ఇందిరాగాంధీ విగ్రహం నుండి కెమిస్ట్ భవన్ వరకు నిర్వహించిన ర్యాలీను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించారు. అనంతరం కెమిస్ట్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ చేనేత వృత్తి జీవనోపాధి కాదు, భారత సంస్కృతిని ప్రతిభింభించే ప్రతీక అని అన్నారు.దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం తర్వాత చేనేత రంగం అత్యధిక జనాభాకు ఉపాధి కల్పిస్తూ దేశంలోని మొత్తం వస్త్ర ఉత్పత్తిలో 19 శాతం భాగస్వామ్యం కలిగియున్నదన్నారు. ప్రపంచం అన్ని రంగాల్లో వేగంగా మారుతున్న నేపథ్యంలో చేనేత రంగం కూడా సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి అనేక కష్టాలు పడే వారని, నేడు ఆన్లైన్ మార్కెట్లు, డిజిటల్ పోర్టల్స్ ప్రభుత్వ వేదికలు వంటి అవకాశాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ మార్పులను అంగీకరించి తరం నుండి తరం వరకు నైపుణ్యాన్ని కొనసాగించడమే కాకుండా, ఆదాయాన్ని పెంపొందించే దిశగా చేనేత కుటుంబాలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.చేనేత వృత్తులు కనుమరుగు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత చేనేత కార్మికులపై ఉందన్నారు. ఇతర రాష్ట్రాల మాదిరిగా మన ప్రాంతానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉండేలా డిజైన్ తో వస్తువు తయారు చేసి ఇతర రాష్ట్రాల దేశ ప్రముఖులు సందర్శించినప్పుడు బహూకరించ వచ్చన్నారు.ఇప్పటికే వరంగల్ జిల్లా ఉత్పత్తులు జి ఐ ట్యాగ్ పొందాయని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. వినూత్నమైన డిజైన్స్ తో ఉత్పత్తులను నేస్తే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఇటీవల మిస్ వరల్ కంటెస్టెంట్స్ వరంగల్ నగరాన్ని సందర్శించినప్పుడు వరంగల్ డ్రితో కూడిన జ్ఞాపకాలను అందించడం జరిగిందన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్లో చేనేత ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటు చేసి చేనేత ఉత్పత్తులు విక్రయించేలా ప్రోత్సహించడం జరుగుతున్నదని అన్నారు.జిల్లాలో 2300 మంది నేత కార్మికులు ఉన్నారని, చేనేత రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదన్నారు.ఈ సందర్భంగా చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇస్తామని ప్రతిజ్ఞ చేశారు. చేనేత కార్మికులను ఘనంగా సన్మానించి, చేనేత పై నిర్వహించిన వ కృత్వ ఉపన్యాస పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బసవరాజు కుమార్, జెడ్పిసిఈఓ రామిరెడ్డి, జిల్లా చేనేత జౌళి అధికారి శ్రీకాంత్ రెడ్డి , చేనేత సంఘాల నేతలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.









# ఘనంగా తెలంగాణ అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి పోటీలు

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 07, మేజర్ న్యూస్ సూర్య: జనగామ పట్టణంలోని మినీ స్టేడియం ధర్మ కంచలో గురువారం జావిలిడే, కిడ్స్ అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీలకు జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాయని, 2 శాతం పొజిషన్ కూడా ఉపయోగపడుతుందని , ప్రతి ఒక్కరు విధిగా ఆటల్లో పాల్గొని శారీరక ఆరోగ్యం



పెంపొందించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జనగామ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు పెద్ది వెంకటనారాయణ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా యంత్రాంగం సహకరించిందని ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు చేయడానికి మాకు ఇది ఒక ఉత్సాహం లాంటిదని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి బైరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి, తెలంగాణ క్రీడల నిర్వహణ కార్యదర్శి పగడాల వెంకటేశ్వర్ రెడ్డి , జనగామ జిల్లా అదర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ , కోశాధికారి ఆవుల అశోక్, నిర్వహణ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, కిరణ్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు సుగుణాకర్, హనుమంతరావు గజ్జెల్లి రాజు, కిష్టయ్య, గౌర్సింగ్



ఆడెపు శ్రీనివాసు, పాండ్యా, నాగరాజు, కొద్దూస్, దిలీప్, ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.





## పైడిపల్లి రెండు పడక గదులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



ఎనుమాముల, ఆగస్టు 07, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పట్టణంలోని 3వ డివిజన్ పైడిపల్లిలో రెండు పడక గదుల భవన సముదాయాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ లలో ఆర్ అండ్ బి శాఖచే చేపడుతున్న మరమ్మతులు, ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు, ఎలక్ట్రికల్ పనులను పరిశీలించారు. వేగవంతంగా పూర్తి చేసి దివ్యాంగ లబ్ధిదారులకు అందించుటకు సిద్ధం చేయాలని అన్నారు. బల్దియా ఆధ్వర్యంలో నిర్మించిన అంతర్గత రోడ్డును కలెక్టర్ పరిశీలించి, ప్రాంగణంలో పలు రకాల మొక్కలను నాటి గ్రినరిని పెంచుటకు బల్దియా ఉద్యానవనాల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ ప్రాంత ప్రక్కకు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఎన్పిడిసిల్ ఎస్ ఈ గౌతమ్ రెడ్డి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి రాజేందర్, హెచ్ఓ లక్ష్మారెడ్డి, తహాశీల్దార్ ఇక్బాల్, తదితరులు ఉన్నారు.




## నీటి పన్ను వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించండి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**రెవెన్యూ అధికారులు సిబ్బంది తో నీటి పన్ను వసూళ్ల పై సమీక్ష**



వరంగల్ టౌన్, ఆగస్టు 07, మేజర్ న్యూస్ సూర్య: నీటి పన్ను వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ అధికారులు సిబ్బంది తో నీటి పన్ను వసూళ్ల పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ పి ఓ ఎస్ మిషన్ లకు ట్రాకింగ్ వ్యవస్థ ఉంటే ఐసిసి కేంద్రానికి అనుసంధానం చేయాలని వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగం గా భువన్ సర్వే చేపట్టాలని ,గత 5 సం.ల నుండి పేరుకు పోయిన రూ.48 కోట్ల నీటి పన్ను లు బకాయిల ను ఆయా ప్రాంతాల బిల్ కలెక్టర్ ల వారిగా వసూళ్లు చేపట్టాలని కమర్షియల్ నల్లా కనెక్షన్ లను గుర్తించి వాటి బకాయిలు వసూళ్ళు చేయాలని తెలిపారు. నీటి సరఫరా కు సంబంధించి కార్పొరేషన్ ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ప్రతి రోజు 300 మంది పన్ను బకాయిదారుల ను గుర్తించి వారికి ఫోన్ కాల్స్ చేసి పన్నులు చెల్లించేలా చూడాలని మేయర్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఆర్ ఓ లుశ్రీనివాస్, షహజాది బేగం , ఐ టి మేనేజర్ రమేష్, ఆర్ ఐ లు బిల్ కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు శిశువుకు శ్రీరామరక్ష




## పుట్టిన శిశువుకు గంటలోపు ముర్రుపాలు తాగించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్, ఆగస్టు 07, మేజర్ న్యూస్ సూర్య: తల్లిపాలు శిశువుకు శ్రీరామరక్ష అని , తల్లిపాలతో రోగ నిరోధక శక్తి పెరిగి శిశువులు ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు..తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కేంద్రంలోని సికేఎం ప్రభుత్వ ఆసుపత్రి మాతా శిశువు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా సెయింట్ ఆన్స్ నర్సింగ్ కళాశాల విద్యార్థులచే తల్లిపాల గొప్పతనం గురించి బాలింతలు గర్భిణులకు వివరించారు. తల్లిపాల విశిష్టతను వివరిస్తూ వేసిన నాటకం ఆకట్టుకుంది.ఈ సందర్భంగా కలెక్టర్ గర్భిణీలు, బాలింతలను ఉద్దేశించి మాట్లాడుతూ శిశువు పుట్టిన తప్పనిసరిగా గంటలోపు ముర్రు పాలు తాగించాలన్నారు. శిశువుకు తప్పనిసరిగా తొలి ఆరు నెలలు తల్లిపాలే తాగించాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం, బాలామృతం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. స్కానింగ్,





వ్యాక్సిన్ వేసే సమయాలపై గర్భిణులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం బాలింతలకు కలెక్టర్ పండ్లు పంపిణీ చేశారు.

### ప్రభుత్వ సీకేఎం మాసుపత్రిని పరిశీలించిన కలెక్టర్..

ప్రభుత్వ సీకేఎం ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. పేషెంట్లకు నేరుగా అందుతున్న వైద్యం పట్ల అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వేచియుండుటకు ఏర్పాటుచేసిన బెంచీలను పరిశీలించి గర్భిణీలతో నేరుగా కుర్చీలు లేదా బెంచీలలో సౌకర్యవంతంగా ఉంటుందా అని అడిగి గర్భిణులు కోరిన మేరకు వారికి బెంచిల స్థానంలో కుర్చీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి మొత్తం కలియ తిరుగుతూ పరిశుభ్రతను పాటించాలన్నారు. వర్షపు నీరు కారకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆసుపత్రి బయట పరిసరాలను కలెక్టర్ అధికారులు, వైద్యులతో కలిసి పరిశీలించారు. పిచ్చి చెట్లను తొలగించాలని, డ్రైన్స్ సక్రమంగా నిర్వహించాలని, ఎలుకలు రాకుండా నాలుగు రోజుల్లోగా పూర్తి చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ సూపరింటెండెంట్ ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డి డబ్ల్యు ఓ రాజమణి, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, వైద్యాధికారులు సత్యజిత్ రే, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలను ధరిస్తూ ప్రాధాన్యత ను చాటుదాం

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 07, మేజర్ న్యూస్ సూర్య: చేనేత వస్త్రాలను ధరిస్తూ ప్రాధాన్యతను చాటుదామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఆగస్టు 7జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ చేనేత కార్మికులకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రతి సంవత్సరం ఆగస్టు 7 న మనం జాతీయ చేనేత దినోత్సవం ను జరుపుకుంటామని, 1905లో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, నేడు భారతీయ చేనేత పరిశ్రమలో పని చేస్తున్న లక్షలాది కార్మికుల కృషికి, నైపుణ్యానికి ప్రోత్సాహం అందిస్తూ ముందుకు పోతున్నామన్నారు భారతదేశపు చేనేత రంగం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపమని, గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా మహిళలకు ఉపాధి కల్పిస్తూ, స్వావలంబనకు మార్గం వేసే ఈ రంగం, దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మనమందరం చేనేత



వస్త్రాలు ధరించి చేనేతను ప్రోత్సహించాల న్నారు. నేతన్నల సమస్యలను




ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు చౌడేశ్వరి, జిల్లాలోని చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంగెంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

### తహసిల్, ఎంపీడీవో కార్యాలయాల సందర్శన

### భూభారతి, ఇందిరమ్మ ఇళ్ల ప్రగతి పరిశీలన

### విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై ఆగ్రహం

### ఇంక్రిమెంట్ కట్ చేయాల్సిందిగా ఆదేశించిన కలెక్టర్

సంగెం, ఆగస్టు 07, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారంసంగెం మండలంలో తహసిల్, ఎంపీడీవో కార్యాలయాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నిఆకస్మిక సందర్శించి తనిఖీలు నిర్వహించారు. సంగెం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ఎంపీడీవో రవీందర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించిన కలెక్టర్ సిబ్బంది వ్యక్తిగత రిజిస్టర్లు నిర్వహించక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ మెమో జారీ చేస్తూ, ఇంక్రిమెంట్లు నిలుపుదల చేయాల్సిందిగా ఎంపీడీవో ను ఆదేశించారు. ప్రజా పాలన సేవ కేంద్రంలో దరఖాస్తులు స్వీకరిస్తున్నారా అని ఆరా తీసిన కలెక్టర్ వివరాలను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిని గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన సర్వే ఆశ జనకంగా లేదని ప్రత్యేక టీమ్లు ఏర్పాటు చేసి పది రోజుల్లో పూర్తి చేసి నివేదిక అందించాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శుల వెంట పడి లబ్ధిదారులు అందరు ఇల్లు నిర్మించుకునేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సూచించారు.అక్కడినుండి తహసిల్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ సిబ్బంది హాజరు రిజిస్టర్,ఇన్ వర్డ్ అవుట్ వర్డ్ రిజిస్టర్ పరిశీలించి, ప్రతి కార్యాలయంలో మూమెంట్



రిజిస్టర్, టు డైరీ అడ్వాన్స్ రిజిస్టర్ నిర్వహించాలని ఆదేశించారు. వ్యక్తిగత రిజిస్టర్ నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన జూనియర్ అసిస్టెంట్ ను తాఖీదులు జారీ చేసి ఇంక్రిమెంట్ నిలుపుదల చేయాలన్నారు. ఉద్యోగులు పనితీరు మెరుగు పర్చుకోవాలని సూచించారు.భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై గ్రామాల వారిగా రెవెన్యూ అధికారులు సిబ్బందితో అన్ని మోడల్స్ లో అర్జీల పరిష్కారం, పెండింగ్, నోటీసుల జారీ పూర్తయిందా అని కలెక్టర్ తెలుసుకొని, భూభారతి దరఖాస్తులను అత్యంత ప్రాధాన్య ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరగకుండా రోజు వారీగా దరఖాస్తుల పరిశీలన పర్యవేక్షిస్తూ వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రికార్డుల గదిను పరిశీలించి క్రమపద్ధతిలో రికార్డులను ఉంచి నివేదిక పంపాలన్నారు.ఎంపీడీవో, తహసిల్ కార్యాలయాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏఎన్ఎం రోగి కు మందులు ఇచ్చినట్లు గమనించిన కలెక్టర్, డాక్టర్ ఉండగా, డాక్టర్ ను సంప్రదించకుండా నేరుగా రోగి కు మందులు ఇవ్వడం సరికాదని, ఏ ఎన్ ఎం కు షోకాజ్ నోటీస్ జారీ చేయాల్సిందిగా డి ఎం హెచ్ ఎం ఆదేశించారు.పీహెచ్సీలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను అందుబాటులో ఉన్న ఔషధ నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. జాతీయ నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ వ్యాక్సినేషన్ గర్భిణులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షల నిర్వహణ తదితర కార్యక్రమాలు సంపూర్ణంగా అమలయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా ఫీవర్ సర్వే పటిష్టంగా నిర్వహించాలన్నారు . వ్యాక్సినేషన్ల నిల్వలు, ఫార్మసీ ద్వారా మందుల పంపిణీ పరిశీలించిన కలెక్టర్ ప్రతి మందు ఈ ఔషధ ద్వారానే జారీ చేయాలన్నారు. ఫార్మసీ స్టోర్ రూమ్ లో స్టాక్ రిజిస్టర్లో పారా సెటమాల్ టాబ్లెట్స్ తగినంతగా ఉన్నప్పటికీ అధికంగా ఇండెంట్ తెప్పియడం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఫార్మసిస్ట్ కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని డి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతి, తాసిల్దార్ రాజ్ కుమార్ ,ఎమ్మార్వో రవీందర్, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# సంపూర్ణ అక్షరాస్యత కోసమే ఉల్లాస్

### రాష్ట్ర ఓపెన్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ ఎం సోమి రెడ్డి

గణపురం,రూరల్ ఆగస్టు 07 మేజర్ న్యూస్ సూర్య:సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికే ఉల్లాస్ అక్షరాస్యత ప్రాథమిక విద్య ప్రతి వ్యక్తి జీవితం లో కీలకమని సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి ఉల్లాస్ కార్యక్రమం ఉపయోగపడుతుందని రాష్ట్ర ఓపెన్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ ఎం సోమి రెడ్డి అన్నారు మండలంలోని చెల్పూర్ ఉన్నత పాఠశాల లో ఉల్లాస్ జిల్లా స్థాయి ఒక రోజు రిసోర్స్ పర్సన్స్ శిక్షణ కార్యక్రమం కోర్స్ డైరెక్టర్ సి ఎం ఓ సామల రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రఓపెన్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ ఎం సోమి రెడ్డి మాట్లాడుతూ వయోజనులకు అన్ని రంగాలలో అవసరాలను అభిరుచులను సంతృప్తి పరచేలా వయోజన విద్య ఉపయోగ పడాలని బాల్యం లో పొందలేక పోయిన ప్రాథమిక విద్యకు ప్రత్యామ్నాయంగా అందించేదే వయోజన విద్య అని కేంద్ర ప్రభుత్వం నవ భారత సాక్షరత కార్యక్రమం లో భాగంగా ఈ ప్రోగ్రాం రూపుదిద్దు కుందని శిక్షణ లో నేర్చుకున్న అంశాలని మండల స్థాయిలో ఉన్న మహిళా సంఘాలకు వారిద్వారా చదువు రాని వారికి చదువు నేర్పించాలని తెలంగాణ రాష్ట్రాన్ని ముందంజ లో నిలపాలని అన్నారు జిల్లా విద్యాధికారి ఎం రాజేందర్ మాట్లాడుతూ మన రాష్ట్ర భాషా సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా వుల్లాస్ భోధనాభ్యాసన సామాగ్రి రూపొందించారని చదువు నేర్చుకున్న వారికి సర్టిఫికెట్ ఇచ్చి ఉన్నత చదువులు కొనసాగేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తానని అన్నారు అనంతరం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కి చెందిన అడ్మిషన్స్ గోడ పత్రికను



ఆవిష్కరించారు ఈ సమావేశం లో వయోజన విద్య లైజనింగ్ అధికారి వేణుగోపాల్ చెల్పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలువుల అశోక్ జిల్లా రిసోర్స్ పర్సన్స్ అనిల్ కుమార్ చిట్టి రెడ్డి కిషన్ రెడ్డి ఆయా మండలాల రిసోర్స్ పర్సన్స్ కుసునపు కిరణ్ కుమార్ కామిడి సతీష్ రెడ్డి కొండ పర్తి హరి ప్రసాద్ అర్జున్ పెండెం మధుసూదన్ తిరుపతి కుమార్ స్వామి రామ్ ధన్ ప్రతాప్ కిరణ్ కుమార్ రాజేందర్ భీమన్న ఆనంద్ హిమ బిందు లు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి వైస్ ఎంపీపీ ఆర్థిక సాయం




స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 07,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలో లాల్ కొమరమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందడం జరిగింది.ఈ సందర్భంగా గురువారం మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మారపాక రాములు, కుసుమ రమేష్, ఉమ్మగోని రాజు, సిద్దుల సుదర్శన్, అక్కినపెల్లి వెంకటయ్య, నారబోయిన శ్రీనివాస్, గోషికొండ లింగయ్య , గోషికొండ శేఖర్ , శ్రీరాముల సురేష్ , నారబోయిన వెంకటరాజు, పాలకుర్తి నాగరాజు, తాటికొండ సంపత్ ,బలిజ రాజు,దామెర శ్రీను,బొల్లం నాగరాజు,మేకల అనిల్ ,పులి రవి , కాసర్ల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, ఆగస్టు 07, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. తనిఖీలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ బ్రోకర్ గా సీఎం రేవంత్‌రెడ్డి

హన్మకొండ ఆగస్ట్ 07 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్ గా వ్యవహరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి తాటికొండ రాజయ్య ఆరోపించారు.గురువారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు పైతెలంగాణలో వర్షాలు పడిన పడకున్నా అన్నపూర్ణ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారనీ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ నిరుపయోగంగానే నిరూపించడానికి పంపులను ఆన్ చేయకుండా రాష్ట్రాన్ని కరువు రాష్ట్రంగా మార్చారన్నారు. మనకు ఒక చుక్క కూడా నీరు ఇవ్వడం లేదని ఆరోపించారు.కేసీఆర్ మీద కక్షతో కమిటీ వేసి ఏకపక్షంగా ప్రభుత్వానికి నివేదిక అందించారన్నారు.రేవంత్ రెడ్డి ఒక రియల్ ఎస్టేట్ బ్రోకర్ గా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు.గోదావరి నీళ్లు ప్రతిరోజు లక్షల కుసేక్కులు నీరు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయని,కాంగ్రెస్ పార్టీ నమ్మి ఓట్లు వేస్తే మోసం చేసిందన్నారు.రైతుల మీద కక్షతో సాగునీరు ఇవ్వడం లేదనీ,తక్షణమే మోటర్లు స్టార్ట్ చేసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.దేవాదుల ప్రాజెక్టు మోటర్లు పూర్తిస్థాయిలో నడవడం లేదని,పాలకులకు పోవడం వలన నీటి కొరత ఏర్పడుతున్నదని తెలిపారు.సాగునీటి మీద జిల్లా స్థాయిలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలన్నారు.జీవన్ రెడ్డి లాంటి సీనియర్ నాయకులే రేవంత్ రెడ్డికి పరిపాలన చేతకాదు అని మాట్లాడుతున్నారని,కేసీఆర్ ను బదునం చేయడానికి కూలిన పిల్లర్లను మళ్ళీ నిర్మించకుండా చేశారన్నారు.మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను జైలు పంపించాలని కక్షతో వ్యవహరిస్తుందని, నాలుగు కమిటీల రిపోర్టు కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుందన్నారు .605 పేజీల పూర్తి రిపోర్టు అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని,నిపుణుల నివేదిక ప్రకారమే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారనీ తెలిపారు.దేశంలో చరిత్రలో తొలిసారి అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి ప్రాజెక్టును నిర్మించారని,కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని,హైడ్రా పేరుతో హైదరాబాదులో అనేకమంది నిరుపేదల ఇండ్లను కూల్చివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసవి కాలంలో వ్యవసాయ పంటలు ఎండిపోతున్నాయని ధర్నాలు చేస్తే దేవన్నపేట పంపు హౌజ్ మోటార్ నడిపిద్దామని మంత్రులు స్విచ్ వేస్తే తుస్ అయిందన్నారు.రైతుబంధు లేదు రైతు భరోసా లేదు అమ్మ భరోసా లేదన్నారు.మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలందరూ చూస్తున్నారని,కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి మీద ఒత్తిడి తీసుకువచ్చి దేవాదుల థర్డ్ ఫేస్ పనులను పూర్తి చేయాలని,లేకుంటే బి ఆర్ ఎస్ పార్టీ ఉద్యమిస్తుందన్నారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, హరి రమాదేవి, దేవమ్మ,కర్ర సోమి రెడ్డి, నాగుర్ల కృష్ణమూర్తి,గుండె మల్లేష్, పడాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలకు ఎంతో ప్రాధాన్యం

### గ్రామీణ ప్రాంతాలకు మూల స్తంభం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### ఘనంగా చేనేత దినోత్సవం




భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 07 మేజర్ న్యూస్: చేనేత వస్త్రాలకు సమాజంలో ఎంతో ప్రాధాన్యత ఉందని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇది ఎంతో మేలు చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేనేత కార్మిక సంఘాల నాయకులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చేనేత కార్మికులకు రుణమాఫీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. స్వాతంత్ర్య సముపార్జనలో చేనేత రంగం ఒక సాధనంగా నిలిచిందని అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించాలన్న లక్ష్యంతో స్వదేశీ ఉద్యమం వచ్చినట్లు పేర్కొన్నారు. 1905వ సంవత్సరం ఆగస్టు 7న స్వదేశీ వస్తువుల బహిష్కరణపై జరిగిన సమావేశంలో విదేశీ వస్త్రాలు బహిష్కరించడంతో పాటు దేశీయ ఉత్పత్తుల వినియోగానికి పిలుపునిచ్చారని, అలా విదేశీ వస్తు బహిష్కరణల కీలకరోజైన ఆగస్టు 07 న జాతీయ చేనేత దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. జిల్లాలో మగ్గాలపై బట్టలు నేసే కార్మికులు చాలామంది ఉన్నారని, మహదేవ్ పూర్ మండలంలో దసలి పట్టుతో నేసే బట్టలు విదేశాలకు ఎగుమతి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు వర్క్ షెడ్ ఏర్పాటు చేయాలని చేసిన విజ్ఞాపనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.చేనేత రంగంలో విశిష్ట కృషి చేసిన చేనేత కార్మికులను జిల్లా కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. చేనేత దినోత్సవంపై నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పద్మశాలి సంఘం అధ్యక్షులుభీమనాధుని సత్యనారాయణ, చేనేత సహకార సంఘం సొసైటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.







# చేనేత ఉత్పత్తులు మరింత ఆదరణ పొందేలా చూడాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం




హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 07, మేజర్ న్యూస్ సూర్య: మార్కెట్‌లో డిమాండ్ కు అనుగుణంగా చేనేత ఉత్పత్తులను తీసుకురావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ చేనేతలకు సూచించారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో కాళోజీ సెంటర్ నుండి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకు చేనేత వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చేనేత వాక్ ను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో చేనేత కార్మికులు, చేనేత సహకార సంఘాల అధ్యక్షులతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో 800 మంది నేత కార్మికులు ఉన్నారని చేనేత రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తోందన్నారు. చేనేత కార్మికులకు రుణమాఫీ కూడా ప్రభుత్వం చేసిందన్నారు. చేనేతను ప్రోత్సహించే విధంగా సలహాలు సూచనలు చేశారని తెలిపారు. చేనేత కార్మికులు తయారు చేస్తున్న బెడ్ షీట్స్, టవల్స్, ఇతరత్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఇంకా ఏవైనా ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఇతర సంస్థలు స్కూల్స్, గురుకులాలు, హాస్పిటల్స్ ఉన్నాయి కాబట్టి వాటికి కూడా డైరెక్ట్ గా చేనేత ద్వారా అందించే వీలు ఉందా అనేది ఆలోచిస్తామన్నారు. చేనేత ఉత్పత్తుల ప్రదర్శన అమ్మకాలకు సంబంధించిన టెస్కో స్టాల్స్ ను నెలకోసారి ఐడిఓసీలో పెట్టాలన్నారు. జిల్లాలో చేనేత ఉత్పత్తులు తయారవుతున్నాయ ని అందరికీ తెలియజెప్పేందుకు స్టాల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి దాదాపుగా 500 మంది వరకు ప్రజలు కలెక్టరేట్ కు వస్తుంటారని, జిల్లాలో చేనేత ఉత్పత్తులు తయారవుతున్న విషయం వారికి కూడా తెలియాలన్నారు. మార్కెట్ లో వేటికి మంచి ఆదరణ ఉందో వాటిని చేనేతలు ఉత్పత్తి చేయాలని సూచించారు. మార్కెట్లో వేటికి డిమాండ్ ఉందో వాటి గురించి చేనేత కార్మికులు తెలుసుకోవాలని కోరారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించే విధంగా స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఇచ్చేవిధంగా సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా చేనేత సంబంధించిన వివిధ రకాల ఉత్పత్తులను ప్రదర్శించారు. చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యతను ఇస్తామని ప్రతిజ్ఞ చేశారు. చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. చేనేత పై నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో విజేతలైన విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయలక్ష్మి, చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.



# నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు



## విద్యార్థులకు విద్యతోపాటు అన్ని సౌకర్యాలు కల్పించాలి
## ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి
## వసతి గృహాల్లో ఎలాంటి ఇబ్బందులున్నా తమ దృష్టికి తేవాలి
## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 07 మేజర్ న్యూస్: వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని విద్యార్థులకు విద్యతోపాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆహారం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వసతి గృహాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం కేజీబీవీ వసతి గృహాలు, హాస్టళ్ల నిర్వహణపై క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. భూపాలపల్లి లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ), హాస్టల్స్, వసతి గృహాల నిర్వహణ, విద్యార్థుల భోజన సౌకర్యాలు, సమస్యల పరిష్కారంపై అధికారులతో చర్చించారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు సరైన భోజన మెనూ,నీటి సదుపాయాలు, భద్రత, నర్సుల నియామకం తదితర అంశాలపై ఎమ్మెల్యే పలు కీలక సూచనలు చేశారు. విద్యార్థుల భవిష్యత్తు పట్ల ఆశాజనకంగా ఉండాలని. వారికి విద్యతో పాటు హాస్టల్ సదుపాయాలు, ఆహారం, ఆరోగ్య పరిరక్షణను సమర్థంగా అందించడం మన బాధ్యతగా భావించాలని.అదనంగా, ఇటీవల



తన సందర్శనలో గమనించిన కొన్ని లోపాలపై ఆయన అధికారులకు సూచించారు.మీకు సమస్యలుంటే నా దృష్టికి తీసుకురావాలని నేను మీ సమస్యలను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా అన్నారు.విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని, వారి ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యా శాఖ అధికారి రాజేందర్ , మండల విద్యా అధికారులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు కడియం పరామర్శ



జఫర్ గడ్, ఆగస్టు 7 మేజర్ న్యూస్ సూర్య: మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చావనబోయిన కుమార్ తండ్రి చావనబోయిన యాకయ్య ఇటీవల మరణించడంతో గురువారం దశ దిన కర్మ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా యాకయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం జఫర్ గడ్ వడ్డెగూడెం గ్రామానికి చెందిన జిట్టేబోయిన సోమయ్య ఇటీవల మరణించగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ప్రమర్శించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు అన్నెబోయిన బిక్షపతి, గుజ్జరి రాజు, మాజీ ఎంపీపీ గాదెపాక అయోధ్య, ఇల్లందుల శ్రీనివాస్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ కృష్ణమూర్తి స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ మండల అధ్యక్షులుగా అనిల్



టేకుమట్ల ఆగస్టు 07 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల శ్రీ ఆంజనేయ ఆటో యూనియన్ నూతన మండల అధ్యక్షులుగా మండల కేంద్రాన్ని చెందిన కొలుగూరి అనిల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీ ఆంజనేయ ఆటో యూనియన్ మండల అధ్యక్షులు కొలుగూరి అనిల్, ఉపాధ్యక్షులు బోండ్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి ఈద భాస్కర్, కోశాధికారి ఎండి రంజాన్, ముఖ్య సలహాదారులు రామగిరి సత్యం, పైతర ఓదెలు ( శంకరాభరణం) ప్రచార కార్యదర్శి కంచర్ల మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ఆర్కే, రాజేందర్, అబ్బ కుమార్, సంపత్, రజాక్, వేణు, రమేష్, ఓదేలు, తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పాటల పోస్టర్ ఆవిష్కరణ




చిట్యాల, ఆగస్ట్ 7 మేజర్ న్యూస్: రాఖీ పండగ నేపథ్యంలో మండలంలోని పడిదం రాజేందర్ రచించిన రాఖీ పాటల పోస్టర్ ను గురువారం మండల కేంద్రంలో స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సోదర భవాని కలిగించే విధంగా అన్న చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని రక్త బంధం కంటే ప్రపంచంలో ఏదీ లేదన్నారు. మన సంస్కృతిని కాపాడాలని ప్రతి పండుగకు ప్రత్యేకమైన పాటలు రావాలని, అంతరించిపోతున్న కలలను కాపాడాలని పేర్కొన్నారు. ఈ పాటలను ఎం. ఎన్ సాంగ్స్ యూట్యూబ్ ఛానల్లో వీక్షించవచ్చని పేర్కొ న్నారు .అనంతరం మండల కళాకారులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, నాయకులు గుర్రపు తిరుపతి, శరత్ కుమార్, దాసారపు నరేష్, పుల్ల ప్రతాప్, దూడపాక దివాకర్ పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు ప్రచారం చేయాలి

### జిల్లా అధికారప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి

వర్ధన్నపేట ఆగస్టు 7, మేజర్ న్యూస్ సూర్య: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు ప్రచారం చేయాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కొందరు మహేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి జడ సతీష్ అన్నారు. గురువారం భారతీయ జనతా పార్టీ వర్ధన్నపేట మండలం కట్ర్యాల, కడారిగూడెం గ్రామం పరిధిలోని 227, 228 , 229 బూత్ శక్తి కేంద్రం ఇంచార్జ్ నాంపల్లి కుమార్ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా 'ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు' పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి జడ సతీష్ అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని మోసాన్ని నరేంద్ర మోదీ పథకాల గొప్పతనాన్ని నిబద్ధత గల సైనికులుగా పనిచేసే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఈ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల్లో చైతన్యం కలిగించే కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మరింత బలంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు చిక్కొండ రాజు , పింగిలి రాజేందర్ రెడ్డి.



జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి, బూత్ కమిటీ సభ్యులు చిర్రా కిరణ్, వంగాల రాజేందర్ రెడ్డి, పింగిలి ఇంద్రసేనారెడ్డి, సుదర్శన్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# ఆటోను ఢీకొట్టిన లారీ పలువురికి స్వల్ప గాయలు




వర్ధన్నపేట ఆగస్టు 07 (మేజర్ న్యూస్ సూర్య): ఆటోను వెనుక బాగంలో లారీ ఢీకొట్టడంతో స్వల్ప గాయలు అయిన సంఘటన గురువారం వర్ధన్నపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ప్రయాణికులతో వెలుతున్న ఆటోను గోదవరిఖని నుంచి ఖమ్మంకు బుడిద లోడుతో వెలుతున్న లారీ ఢీ కొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న 8మంది ప్రయాణికుల్లో 7గురికి స్వల్ప గాయలు అయ్యాయి ది. సంజన అనే బాలికకు తీవ్ర గాయలు అయ్యాయి. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన మిట్టపల్లి సతీష్-జ్యోతిల కుమార్తె సంజన రాఖీ పౌర్ణమి, బోనల పండగను పురస్కరించుకోని తల్లిదండ్రులతో కలిసి ఐనవోలు మండలం నందనం గ్రామంలోని బందువుల ఇంటికి వెలుతుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదానికి గురైన బాలిక సంజనను మొదటగా వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించి మేరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ తరలించారు.

# రిజర్వేషన్ అనుకూలిస్తే ఇనుగుర్తి ఎంపీపీ బరిలో నిలుస్తా

### జాటోత్ హరిచంద్ నాయక్, చీన్య తండా

ఇనుగుర్తి, ఆగస్టు 07, మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు కాకముందే ఇటు అధికార కాంగ్రెస్ పార్టీ నుండి అటు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి ఇనుగుర్తి ఎంపీపీ స్థానానికి పోటీ చేయడానికి మరింత ఉత్సాహం చూపిస్తున్నారు. కొంతమంది స్వాతంత్ర అభ్యర్థులు మరియు యువకులు కూడా ఎంపీపీ పీఠాన్ని కైవసం చేసుకోవాలని తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సెప్టెంబర్ లోగో స్థానిక సంస్థలకు ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లు ఆమోదం పొందిన వెంటనే ఏ సమయంలోనైనా స్థానిక సంస్థలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా ఇనుగుర్తి మండల ఎంపీపీ స్థానానికి పోటీ చేసే ఆశావాహులు మాత్రం ఎన్నికల నోటిఫికేషన్ కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. అయితే ఈ క్రమంలో ఇనుగుర్తి ఎంపీపీ స్థానానికి పోటీ చేసే వ్యక్తులలో ఇనుగుర్తి మండల ప్రజలకు సుప్రసిద్ధుడైన, ఎల్ఐసి ఏజెంట్ గా పేరొందినా, చీన్య తండాకు చెందిన జాటోత్ హరిచంద్ నాయక్ పేరు ఇనుగుర్తి మండల ప్రజలలో గట్టిగా వినిపిస్తుంది. 1990 సంవత్సరంలో రాజకీయ ప్రవేశం చేసిన ఇతను 2006 సంవత్సరం వరకు తెలుగుదేశం పార్టీలో తర్వాత 2006



నుండి 2013 వరకు కాంగ్రెస్ పార్టీలో ఆ తరువాత 2013 నుండి ప్రస్తుతం వరకు బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక పదవులలో కొనసాగారు. 2006లో ఇనుగుర్తి 9వ వార్డు సభ్యుడుగా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. 2009లో మహబూబా బాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా మాలోత్ కవితపై ఎమ్మెల్యే స్థానానికి పోటీ చేసి ఓడిపోయారు. తిరిగి 2014లో మహబూబాబాద్ నియోజకవర్గం నుండి బానోత్ శంకర్ నాయక్ పై స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2019లో చీన్య తండా గ్రామానికి జాటోత్ అరుణ-హరిచంద్ లు సర్పంచ్ పదవికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒకవేళ స్థానిక సంస్థలలో రిజర్వేషన్ అనుకూలిస్తే ఇనుగుర్తి ఎంపీపీ పదవి జాటోత్ హరిచంద్ కు వరుస్తుందని మండల ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## చికిత్స నిమిత్తం 2.5 లక్షల ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే

స్టేషన్ ఘనపూర్,(చిల్పూర్), ఆగస్టు07,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన నామల రవి భార్య సరితగత కొన్ని రోజుల క్రితం అనారోగ్య రిత్యా హాస్పిటల్ లో చికిత్స కొరకు ఎల్ ఓ సి మంజూరు చేయించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కోరడం జరిగింది.ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నామల సరితకు చికిత్స నిమిత్తం 2,50,000 రూపాయల విలువగల ఎల్ ఓ సి మంజూరు చేయించి గురువారం లబ్ధిదారునికి అందజేశారు.ఈ కార్యక్రమంలో పోలేపల్లి రంజిత్ రెడ్డి , నామాల మల్లేష్ , పశుల వెంకటేష్ నామాల రవి పాల్గొన్నారు.





## చేనేత కార్మికులను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు సంపత్

టేకుమట్ల ఆగస్టు 07 మేజర్ న్యూస్ సూర్య : దారం పోగులు వస్త్రంగా మలిచి మనిషి శరీరానికి రక్షణ కవచంగా నిలిచేది వస్త్రమేనని, అలాంటి చేనేత వస్త్రాన్ని ప్రజలందరూ ధరించాలని, చేనేత వస్త్రాన్ని ధరించి నేతన్నలకు అండగా నిలవాలని కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్ అన్నారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత విభాగం మండల అధ్యక్షులు పోలు రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్ హాజరై చేనేత కార్మికులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేనేత సొసైటీ మాజీ చైర్మన్ కోమాకుల రాజేందర్, సీనియర్ చేనేత కార్మికులు బూస వెంకట నరసయ్య, దూడం రాములు, కోమాకుల హనుమంతు, మచ్చగిరి సారయ్య, తిప్పనవేని దానయ్య, తిప్పన వేణి అంజయ్య, ఏరుకొండ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మిరప నర్సరీల తనిఖీ చేసిన జిల్లా ఉద్యాన శాఖ అధికారి



చిట్యాల, ఆగస్టు 7 మేజర్ న్యూస్: మండలంలోని జూకల్ చల్లగరిగ గ్రామ శివారులలోని మిరప నర్సరీలను గురువారం జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎల్ల సునీల్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 10 మిరప నర్సరీ లకు లైసెన్సులు రెన్యూవల్ చేసినట్లు తెలిపారు. లైసెన్స్ దారులు నర్సరీ చట్టం ప్రకారం నిబంధనలు పాటించాలని, నర్సరీ నిర్వహణలో రిజిస్టర్లు అప్డేట్ చేయాలని చెప్పారు. నర్సరీలో సస్యరక్షణ చర్యలు, నారు వయసు, అమ్మకాల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని కోరారు. మిరప నారును కేవలం 35 నుంచి 40 రోజుల వరకే పెంచాలనీ, అనంతరం వాటి ఉత్పత్తి వివరాలు నమోదు చేయాలని ఆయన సూచించారు. నర్సరీ చట్టం ఉల్లంఘిస్తే నర్సరీలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సారంగపాణి కుటుంబానికి పరామర్శ



వర్ధన్నపేట ఆగస్టు 7 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన పోశాల సారంగపాణి ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించి, వారి కుమారులైన యోగా గురువు శ్రీనివాస్ గురూజీని, బిజెపి మాజీ మండల ప్రధాన కార్యదర్శి పోశాల సురేష్ ను, వారి కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ, వీరితోపాటు స్థానిక మాజీ సర్పంచ్ బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు , యువమోర్చా మండల అధ్యక్షులు పెండోట మహంత్ పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు.

# అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ




## టేకుమట్లలో ముందస్తు రాఖీ వేడుకలు

## తహసిల్దార్ కే విజయలక్ష్మి: ఎస్ ఐ దాసరి సుధాకర్

టేకుమట్ల ఆగస్టు 0 7 మేజర్ న్యూస్ సూర్య : అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని టేకుమట్ల తహసిల్దార్ కె విజయలక్ష్మి, ఎస్ఐ దాసరి సుధాకర్ అన్నారు. గురువారం టేకుమట్ల మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్షాబంధన్ కార్యక్రమంలో టేకుమట్ల తహసిల్దార్ కే విజయలక్ష్మి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలైన నేరెళ్ల రామకృష్ణ గౌడ్ కు, కదం రాజేశ్వరరావులకు ,రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోలీస్






స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ సుమలత పలువురికి రాఖీ బట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న సిబ్బంది సోదరి సోదరుడిగా భావించి రాఖీ కట్టుకున్నారు ఉన్నత పాఠశాలలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు రాఖీ కట్టించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు . ప్రతి ఏటా నిర్వహించే రక్షాబంధన్ అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని తెలియజేస్తుందని, ప్రతి మహిళను గౌరవించాలని, సమాజంలో మహిళలు గౌరవించబడినప్పుడే మన సంస్కృతి సాంప్రదాయాలు ఎల్లవేళల కొనసాగుతాయని తహసిల్దార్ కే విజయలక్ష్మి, ఎస్సై దాసరి సుధాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి సురేష్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, రెవిన్యూ, పోలీస్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## గోవాలో జరిగిన జాతీయ ఓబీసీ మహాసభ లో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

హసన్పర్తి, ఆగస్టు 7, మేజర్ న్యూస్ (సూర్య): గోవాలో గురువారం జరిగిన జాతీయ ఓబీసీ మహాసభలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో 100 మంది బీసీ డెలిగేట్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోవాలో జరిగిన జాతీయ మహాసభలను ఉద్దేశించి వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడారు.బీసీలకు రాజకీయంగా, విద్యా, ఉద్యోగాల్లో,ఆర్థికంగా బలోపేతం చేయాలనే అంకుటిత దీక్షతో గత మూడు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఉద్యమాలు చేస్తూ, ప్రభుత్వాల మెడలు వంచి, బీసీల హక్కులను కాపాడుతూ దేశంలో సగభాగానికి పైగా ఉన్న బీసీల అభివృద్దే దేశ అభివృద్ధిగా ప్రభుత్వాలు భావించినప్పుడే, దేశం అభివృద్ధి చెందుతుందని దేశంలోని బీసీల అందరిని ఏకతాటిపైకి తీసుకొస్తున్న జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వానికి తలొగ్గిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి ఆ తీర్మానాన్ని గవర్నర్ పంపిస్తే గవర్నర్ రాష్ట్రపతికి పంపించగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం బీసీల వ్యతిరేక చర్యగా భావిస్తున్నామని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఈ ఓబీసీ మహాసభ లో వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు దాడి మల్లయ్య యాదవ్, భీమగాని యాదగిరి, బోనగాని యాదగిరి, కసగాని అశోక్, పంజల మధు, అరేగంటి నాగరాజు, జనగాం శ్రీనివాస్, వేముల మహేందర్, మేర్గు శంకర్, మాధం పద్మజ దేవి, తమ్మేలా శోభరాణి, బూరుగుల ప్రమోద దేవి, మౌనిక, పెరుమాండ్ల అనిల్, గొట్టే మహేందర్, చంద్ర శేఖర్, శ్రీకాంత్, వెంకట్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

## పిఆర్టియూ టిఎస్ జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి

భూపాలపల్లి టౌన్ ఆగస్టు 07 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సెప్టెంబర్ 1, 2004 తర్వాత అమలు పరుస్తున్న ఉద్యోగ,ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన కాంట్రిబ్యూటరి పెన్షన్ విధానాన్ని రద్దు పరిచి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు అమలు పరచాలని సెప్టెంబర్ 1 న హైదరాబాద్ లోని ఇందిరాపార్కు వద్ద పి ఆర్ టి యు ఆధ్వర్యంలో చేపట్టే మహాధర్నా పోస్టర్ ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి , ప్రధాన కారదర్శి కుసునపు కిరణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేని, కాంట్రిబ్యూట్ లేని విధంగా , 30 సంవత్సరాలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన ఉద్యోగికి ,ఉద్యోగ విరమణ అనంతరం ఎలాంటి అస్యూరెన్స్ లేకుండా ఉన్న, షేర్ మార్కెట్ పెట్టుబడుల పై ఆధారపడిన ,స్థిరమైన పెన్షన్ లేని లోపభూయిష్టమైన ఈ అసంబద్ధమైన పెన్షన్ విధానాన్ని ,రద్దు చేయాలనీ అలాగే గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పిన విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ను అమలు పరచాలని ,పెన్షన్ అనేది ప్రభుత్వాలు ఇచ్చే




భిక్ష కాదని,అది ఉద్యోగి హక్కు అని 1982 లోనే సుప్రీం కోర్టు పెన్షన్ ఉద్యోగి ప్రాథమిక హక్కు అని తెల్పిందని తెలిపారు.ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ,ఉద్యోగి విరమణ అనంతరం పెన్షనర్ ఎలాంటి గ్యారెంటీ పెన్షన్ లేక టెన్షన్ గా బ్రతకవలసి వస్తుందని , 5 సంవత్సరాలు మాత్రమే ప్రజా ప్రతినిధిగా పనిచేసిన వారికి మాత్రం పెన్షన్ ఉందని , దశాబ్ద కాలంగా సేవలు అందించిన ఉద్యోగికి మాత్రం పెన్షన్ లేదని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం మళ్ళీ కొత్తగా ఏకీకృత పెన్షన్ అనే మరో కొత్త మోసానికి తెర దీసిందని, సిపిఎస్, గాని, యుపిఎస్ గాని, రెండు ఉద్యోగి పాలిట శాపంగా ఉన్న పెన్షన్ విధానాలని కేవలం మాకు పాత పెన్షన్ విధానం మాత్రమే కావాలని,ఎలాంటి చందా విధానం లేని పెన్షన్ విధానం కావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ పెన్షన్ విద్రోహ దినం సెప్టెంబర్ 1 పి ఆర్ టి యూ చేపట్టే మహాధర్నా లో ప్రతి సిపిఎస్ ఉపాధ్యాయుడు తమ బాధ్యతగా కచ్చితంగా పాల్గొని ,మహాధర్నా ను విజయవంతం చేసి ప్రభుత్వానికి మన పోరాట స్ఫూర్తిని తెలియచేయాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర బాధ్యులు కామిడి సతీష్ రెడ్డి, సర్దార్ సింగ్, భూపాలపల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదక్షులు కొండపర్తి హరిప్రసాద్, తౌటం స్వామి, మండల కార్యవర్గ సభ్యులు రాంధాన్ ,శ్రీను సంఘ సీనియర్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వెట్టిచాకిరికీ గురవుతున్న వంట కార్మికులు




### ఆదుకోవడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం

### సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

హనుమకొండ , ఆగస్టు 07 మేజర్ న్యూస్ సూర్య: వెట్టి చాకిరీకి గురవుతున్న వంట కార్మికులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణ మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా సమితి ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్రె బిక్షపతి మాట్లాడుతూ 2002 సంవత్సరం నుండి ప్రభుత్వ విద్యా సంస్థల్లో పౌష్టికాహారం అందించాలని, కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులురాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధుల కేటాయింపుతో మధ్యాహ్న భోజనం పథకం కొనసాగుతోందని, అప్పటి నుండి వంట కార్మికులకు ఒక వెయ్యి రూపాయలు మాత్రమే గౌరవ వేతనం అందించి కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు చేతులు దులుపుకున్నాయన్నారు. మరొక పక్క ప్రతి విద్యార్థికి పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాల్సిన అవసరం ఉందని, కానీ పూర్తిగా నిర్లక్ష్యం వహించడం వల్ల వంట కార్మికులు అప్పుల పాలై కనీస వేతనం 26వేల రూపాయలు నోచుకోక వెట్టి చాకిరికి గురవుతూ అప్పుల పాలవుతున్నారన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం రెండు వేల రూపాయలు పెంచి 3000 రూపాయలుగా నిర్ణయించి రెండు నెలలకు ఒకసారి, మూడు నెలలకు ఒకసారి డబ్బులు విడుదల చేసిందని, బిల్లులు సకాలంలో అందక వంట కార్మికులు అప్పులు తీసుకువచ్చి ఇబ్బందులకు గురవుతున్నారని,మరోవైపు వంట పాత్రలు, కోడిగుడ్లు, గ్యాస్ సిలిండర్లు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు పదివేల రూపాయలు గౌరవ వేతనం అందిస్తామని చెప్పి ఇప్పటికి అమలు చేయలేదని అన్నారు. వంట కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని,ప్రభుత్వమే వంట పాత్రలు, గ్యాస్ సిలిండర్లు, కోడిగుడ్లు సరఫరా చేసి కనీస వేతన చట్టాన్ని ప్రకారం 26 వేల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో తమ సమస్యల పరిష్కారం వెంటనే పరిష్కరించాలని వంటకార్మికులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమానికి ధర్మల రామ్మూర్తి అధ్యక్ష వహించగా ఏఐటీయూసీ జిల్లా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సారంగపాణి, జక్కు రాజు గౌడ్, గడ్డం లలిత, ఇందిరా, రమాదేవి, ఒల్లాల లక్ష్మి, మునిగాల బిక్షపతి, రాజేశ్వరి, విజయ, జనగామ లక్ష్మి, కమల,అమృత,వనమాల, జక్కుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## సీఎంతో మాట్లాడి గుడిసెవాసులకు పట్టాలు ఇప్పిస్తా

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు భరోసా

హనుమకొండ , ఆగస్టు 03, మేజర్ న్యూస్ సూర్య: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి పలివేల్పుల భగత్ సింగ్ నగర్ వాసులకు ఇండ్ల పట్టాలు ఇప్పిస్తానని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీలో సీపీఐ పక్ష నాయకులు కూనంనేని సాంబశివరావు కాలనీవాసులకు భరోసా ఇచ్చారు. గత 17 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిలో నివాసం ఉంటున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వడంలో ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు జాప్యం చేస్తున్నందున వారి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, కార్యవర్గ సభ్యులు ఏదునూరి వెంకట్రాజౌ ఆధ్వర్యంలో గురువారం హనుమకొండలోని హరిత హోటల్లో బసచేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కాలనీవాసులు కలవడం జరిగింది. న్యాయమైన కాలనీవాసుల సమస్యను సావధానంగా విన్న సాంబశివరావు చలించి పోయారు. అన్ని విధాలుగా అర్హులై ఉండి, పట్టాలు ఇవ్వడానికి ఎలాంటి ఆటంకం లేనప్పుడు, పైగా స్థానిక ఎమ్మెల్యే లు అందరూ పట్టాల కోసం హామీలు ఇచ్చి ఉన్నప్పుడు ఇంకా ఎందుకు జాప్యం జరుగుతుందో తెలుసుకుంటానన్నారు. ఇప్పటివరకు అసలు పైస్థాయిలో ప్రభుత్వంగానీ, అధికారులు కానీ సమస్యను పెద్దగా పట్టించుకున్నట్టు లేదని, అసలు వారికి ఈ సమాచారం ఉందో లేదో కూడా తెలియట్లేదని అందువల్ల తాను ఇప్పుడు స్వయంగా ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి రాగానే వీలైతే కాలనీవాసుల ప్రతినిధి బృందంతో వెళ్లి కలుస్తానని అన్నారు. వారి సమస్య పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేస్తానని మాట ఇచ్చిన రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకి, రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావుకు భగత్ సింగ్ నగర్ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఎన్ ఎ స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టెపాక రవి, మండల సహాయ కార్యదర్శి అలవాల రాజు, మహిళా సమాఖ్య నాయకురాలు జూకంటి పద్మ, నాయకులు వీరలక్ష్మి, కుమార్, మొగిలి, ప్రవర్ధన్, రమాదేవి, కిషన్, శ్రవణ్ కుమార్, నందిని, ప్రశాంత్ తదితరులతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# నర్సింగాపూర్ అంగన్వాడి సెంటర్ లో తల్లిపాల వారోత్సవాలు

### ముర్రుపాలు బిడ్డకు శ్రేష్టమైనవి

### తల్లులకు ముర్రుపాల విశిష్టతపై అవగాహన

### ఐసిడిఎస్ సిడిపిఓ శిరీష

వెంకటాపూర్(రామప్ప) ఆగస్టు 7 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ లోగురువారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ములుగు పరిధిలోని వెంకటాపూర్ సెక్టార్ లో నర్సింగాపూర్, అందుగులమీది సెంటర్ లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ములుగు ప్రాజెక్ట్ సిడిపిఓ కే.శిరీష ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూతల్లిపాల ప్రాముఖ్యత గురించి చెప్పడంలో భాగంగా గర్భవతిగా ఉన్నప్పటి నుంచే పోషకాహారం తీసుకోవాలన్నారు .కనీసం నాలుగు సార్లు గర్భస్థ పరీక్షలు చేయించుకోవాలి నిర్దేశిత ఐరన్, క్యాల్షియం మాత్రలు తీసుకోవాలి ప్రతి నెల బరువు పర్యవేక్షించుకోవాలి





తగినంత విశ్రాంతి తీసుకోవాలన్నారు.గర్భం ధరించినప్పటి నుండి తీసుకున్న పౌష్టికాహారంను బట్టి గర్భం లో ఉన్న బిడ్డ సంపూర్ణంగా పెరగడం జరుగుతుందని అదేవిధంగా బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలి, శిశువుకు వెచ్చదనం అందించాలి, మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలన్నారు.ఆరు నెలలు నిండిన వెంటనే అదనపు ఆహారం మొదలుపెట్టాలి అందులో భాగంగా బాలామృతంను పిల్లలకి అందించాలి పరిశుభ్రతను పాటించాలి మాటలు ఆటలు పాటలు బొమ్మలు కథల ద్వారా మెదడుకు ఉద్దీపన కలిగించాలి,సమయానుసారంగా పిల్లలకు టీకాలు వేయించాలి. వయసు పెరిగే కొద్దీ ఆహారం మోతాదును పెంచాలి తల్లిపాలు ఇవ్వడాన్ని రెండేళ్లు నిండే వరకు కొనసాగించాలి బిడ్డ ఆహారంలో ధాన్యాలు పప్పులు కూరగాయలు ఆకుకూరలు పండ్లు పాలు పాల ఉత్పత్తులు గుడ్లు మాంసాహారం ఉండేటట్లు చూసుకోవాలన్నారు.బిడ్డ గర్భం నుంచి మొదలుకొని పిల్లలు ఆరు సంవత్సరాలు నిండే వరకు ఈ అన్ని కార్యక్రమాలను అంగన్వాడి సెంటర్ ద్వారా అందించడం జరుగుతుందనీ ఈ యొక్క సేవలను వినియోగించుకోవాల్సిందిగా గర్భవతులకు, బాలింతలకు తల్లిపాలకున్న ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అనంతలక్ష్మి, స్కూల్ హెచ్ఎం ఎండి సర్వర్ అహ్మద్, డాక్టర్ నవీన్, ఏ ఎన్ ఎం లు వరలక్ష్మి, వజ్రా,శోభారాణి, ఆశ వర్కర్లు రాజ్యలక్ష్మి, కవిత, అంగన్వాడి టీచర్స్ సరోజన, సవిత, మంజుల రజిత ఆయా భవాని గర్భిణీ బాలింతలు పాల్గొన్నారు.

### లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

# సారించిన అధికారులు

## విపత్కర పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలి.మండలప్రత్యేక అధికారి మరియన్న



**నెల్లికుదురుఆగస్టు7 మేజర్ న్యూస్(సూర్య)** ఇంచార్జీ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, ఆదేశాలు ప్రకారం జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం ఎన్ డి ఆర్ ఎఫ్ కమాండర్ భూపేంద్ర కుమార్ గారి ఆధ్వర్యం లో మండలం లో లోతట్టు ప్రాంతాల్లో వారి బృందం తహసీల్దార్ నరేష్, మండల పంచాయతీ అధికారి బి.పద్మ, టి.మోహనరావు, ఫైర్ అధికారి,నీటి పారుదల ఇంజనీరు విజయ్, సంబధిత శాఖల అధికారులు మండల ప్రత్యేక అధికారి / జిల్లా ఉద్యాన, పట్టు శాఖ అధికారి జినుగు. మరియన్న లతో కలిసి లోతట్టు ప్రాంతాలు పరిశీలించారు. ప్రజలు నిత్యం పరిసరాలు గమనిస్తూ, విపత్తులు పై అప్రమత్తం గా ఉండాలని వివరించారు. గురువారం మండలంలోని వావిలాల, ఆలేరు, మదనతుర్తి, మునగలవీడు, రావిరాల, రాజుల కొత్తపల్లి తదితర ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాలు పరిశీలించారు.అనంతరం అధికారులు మాట్లాడుతూ మెరుపు వరదలు, భారి వర్షాలు, ఉరుములు, మెరుపులు, విష జంతువులు, అగ్నిప్రమాదాలు, మొదలైన వైపరిత్యాలు, ప్రకృతి వైపరీత్యాల పట్ల ప్రజలు నిత్యం అప్రమత్తం గా ఉండాలని వివరించారు. రైతు వేదికలోఎన్ డి ఆర్ ఎఫ్ బృందం లోనీ మురళి రాథోడ్ భూకంపం, తదితరవిపత్తులసమయంలోపాటించవలసిన పలు మెళకువలను వివరించారు. విపత్తు ల అప్రమత్తత కోసం 112 ఫోన్ నెంబర్, సాచెట్ యాప్, వరదలముందు, వరదల సమయంలో,వరదల తరువాత మొదలైన విషయాల తో పాటుసిపిఆర్ చోకింగ్,థండర్ బోల్ట్ లపై అవగాహన చేశారు.మోహనరావు ఫైర్ఆఫీసర్ నిత్యం గ్యాస్ వాడకం, అగ్ని ప్రమాదఘటనలు జరగకుండా తీసుకోవల్సిన పలు చిట్కాలు తెలిపినారని, వారు పలు అంశాలను ప్రదర్శనలు ద్వారా అవగాహన చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు యాకోబురెడ్డి, వెంకటేష్, అరుణ, మణిదీప్,పలువురు రైతులు, ప్రజలు, తెలంగాణ ఆదర్శ పాఠశాలఇంటర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్వైజర్ పై పత్రికల్లో వచ్చిన కథనాలు నిజమే ..

- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అంగన్వాడీ సిబ్బంది
- సోషల్ మీడియాలో కులం పేరుతో దూషించిన వారిపై చర్య తీసుకోవాలి



**దంతాలపల్లి,ఆగస్టు 7 (సూర్య న్యూస్):** అంగన్వాడి సిబ్బంది అయిన మాపై అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టి,మానసిక క్షోభకు గురిచేసిన అంగన్వాడీ సూపర్వైజర్ పై పత్రికల్లో వచ్చిన కథనాలు నిజమేనని అది మేము చెబితేనే రాశారని అంగన్వాడి సిబ్బంది పోలీస్ స్టేషన్లో గురువారం ఫిర్యాదు చేశారు కావాలని కొంతమంది అంగన్వాడి టీచర్లు గ్రూపులో మమ్ములను అవమానపరుస్తూ కులం పేరుతో దూషిస్తూ పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ కించపరుస్తున్న రేపోణీ అంగన్వాడీ టీచర్ మంజుల, మరి కొంతమంది టీచర్లపై చర్య తీసుకోవాలని దంతాలపల్లి ఎస్సై కి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పాత్రికేయులకు, సూపర్వైజర్ సుధా పెడుతున్న ఇబ్బందులు అరాచకాలపై తెలియపరిస్తేనే వారు రాశారని, వారి సొంతగా ఏమి రాయలేదని తెలిపారు. పాత్రికేయులు రాశారు,సూపర్వైజర్ ఇక్కడే ఉండాలని కొంతమంది టీచర్లు కావాలని రాజకీయం చేస్తున్నారు,కాబట్టి వారిపై చట్టపరమైన చర్య తీసుకుని మాకు న్యాయం చేయాలని కోరినట్లు వెంకటలక్ష్మి,పద్మ తదితరులు తెలిపారు.

## ఢిల్లీలో ధర్నా కార్యక్రమం లో పాల్గొన్న పాలకుర్తి నాయకులు

**పాలకుర్తి ఆగస్ట్ 07 మేజర్ న్యూస్ (సూర్య)**



చలో ఢిల్లీ బీసీలకు 42 శాతం స్థానిక సంస్థలు, ఉద్యోగ, విద్య ఉపాధి రంగాలలో రిజర్వేషన్ల కొరకు సాధనకై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు పిలుపుమేరకు న్యూఢిల్లీ జంతర్ మంతర్లో 6,7 తేదీలలో ధర్నా ముగించుకొని సభలో పాల్గొని ఢిల్లీ సర్దార్ సాంగ్ రైల్వే స్టేషన్లో కాంగ్రెస్ నాయకులు చేరుకున్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఓ బి సి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర కోఆర్డినేటర్, వరంగల్ పార్లమెంటు ఎలక్షన్ అడిషనల్ ఇంచార్జ్ పులి గణేష్ గౌడ్, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్ గౌడ్,దేశ గాని నాగరాజు,టి సి. శ్రీనివాసన్ మెరుగు శ్రీనివాస్, ముసరం రవీందర్, పెరిమండ్ల గు ట్టయ్య గౌడ్ఎంపిటిసి నైనాల, అయితే రాజు, మూసు కు సుధాకర్ బత్తుల రాజకుమార్, జానపాటి రవి, తదితరులు ఉన్నారు.

## కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రన్వీత్ సింగ్ ను కలిసిన ఎంపీ పోరిక బలరాం నాయక్..



**కేసముద్రం, ఆగస్టు 7:** మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం రైల్వే స్టేషన్లో వివిధ రైళ్లకు హోల్టింగ్ ఇవ్వాలని, గతంలో హోల్టింగ్ ఉన్న రైళ్లను పునరుద్ధరించాలని కోరుతూ మహబూబా బాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ గురువారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రన్వీత్ సింగ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.కాగా కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఢిల్లీలో ఎంపీ బలరాం నాయక్ ను కలిసి కేశవరం రైల్వే స్టేషన్ లో నూతన రైళ్ల హోల్టింగ్ తో పాటు గతంలో నిలిచిన రైళ్ల హోల్టింగ్ గురించి చర్చించారు.అనంతరం ఎంపీ బలరాం నాయక్ తో నాగేశ్వరావు కలిసి కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రణ్వీత్ సింగ్ ను కలిసి గతంలో కేసముద్రం రైల్వేస్టేషన్లో హోల్టింగ్ కలిగి ఉండే బీదర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్,పద్మావతి ఎక్స్ప్రెస్ (అప్), కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్,సాయినగర్ షిర్డీ అప్,సాయినగర్ షిర్డీ వీక్లీ ఎక్స్ప్రెస్,మణుగూరు ఎక్స్ప్రెస్, మచిలీపట్నం ఎక్స్ప్రెస్ లను పునరుద్ధరించాలని కోరారు.అదే విధంగా ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజల అవసరాలకు అనుగునంగా నాగర్ సోల్ ఎక్స్ ప్రెస్,ఇంటర్సిటీ ఎక్స్ ప్రెస్ ఈ రెండు రైళ్లు కేసముద్రంలో హోల్టింగ్ ఇప్పిస్తే హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణీలకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు.రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరణ చేయాలని రైల్వే శాఖ సహాయ మంత్రిని వారు కోరారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి ఎంపీడీవో వీరేశం




**భీమదేవరపల్లి, ఆగస్టు 07 (మేజర్ న్యూస్ సూర్య):** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని దాన్ని సాధించేందుకు కృషి చేయాలని ఎంపీడీవో వీరేశం అన్నారు. గురువారం మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్ లో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. కష్టపడి చదివి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రిన్సిపల్ రెహమాన్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంస్కృత కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్, ఎస్ఎంసి మాజీ చైర్మన్ మాడుగుల రాజ్ కుమార్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఆత్మకూరు పెద్ద చెరువు తూములు తెరిచి వరి నాట్లు వేసుకోవడానికి

# చెరువు నీరు ఇస్తున్న నిర్వహకులు



**సూర్య న్యూస్ ఎఫెక్ట్**

**ఆత్మకూరు ఆగస్టు 07, మేజర్ న్యూస్ (సూర్య):** గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని పెద్ద చెరువు ఆయకట్టు తూములు తెరవడం లేదు నీళు ఇవ్వడం లేదు వరి నాట్లు వేసుకోవడానికి సమయం మించిపోతున్నది అనే ఉద్దేశంతో " ఆత్మకూ రు పెద్ద చెరువు తూములు తెరిచే దెవ్వరూ? రైతులు వరినాట్లు వేసుకునే ఎన్నడూ" అనే కథనంతో సూర్య పేపర్లో ప్రచురిం చగా సంబంధిత అధికారులు స్పందించడం ,స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూ రు పెద్ద చెరువు ఆయకట్టు తూములను తెరవాలని ఆదేశాలను జారీ చేయడంతో ఆత్మకూరు పెద్ద చెరువు నిర్వాహకులు తెరిచి నీరు ఇస్తున్న విధానం సూర్య పేపర్లో న్యూస్ ప్రచురించడం ప్రభావంతో ఆత్మకూరు ఆయకట్టు తూములు తెరిచి సాగునీరు ఇస్తున్నారు. కోసమే రుపు ఏమంటే జూలై మాసంలో ఇవ్వవలసిన నీరు ఆగస్టు రెండో వారంలో ఇస్తున్నందుకు రైతులు అసౌకర్యంగా భావించుచున్నారు. ఈ సాగు నీరు సకాలంలో ఇస్తే ఈపాటికి వరి నాట్లు వేయడం అయిపోయేది అని బాధ వెలిబుచ్చుచున్నారు

# నులిపురుగుల నిర్మూలనకు కృషి చేయాలి

- 19 సంవత్సరాల లోపు పిల్లలకు అల్ బెండజోల్ మాత్రలు వేయించాలి
- ఎంపీడీవో గుండె బాబు
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్ ఆధ్వర్యంలో మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం



**కమలాపూర్ ఆగస్టు 07 మేజర్ న్యూస్ సూర్య :-** ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలకు తప్పకుండా అల్ బెండజోల్ మాత్రలు వేయించాలని ఎంపీడీవో గుండె బాబు అన్నారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపీడీవో గుండె బాబు పలు సూచనలు చేశారు. ఆగస్టు 11 వ తేదిన



జాతీయ నులిపురుగుల నివారణలో భాగంగా నులిపురుగుల నిర్మూలనకు అల్ బెండజోల్ మాత్రలు వేయించుకునేలా ఏఎన్ఎం, అంగన్వాడి కార్యకర్త, ఆశా కార్యకర్త లు ముఖ్య పాత్ర పోషించాలని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల తో పాటు కళాశాలలో చదివే విద్యార్థులు ఈ మాత్రలు వేసుకోవాలని అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిం దన్నారు. పిల్లల్లో నులిపురుగులు ఉండటం వలన వారిలో పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి కాకపోవడం తదితర సమస్యలు ఏర్పడతాయని అన్నారు. తద్వారా చదువుపై విద్యార్థులు సరిగా దృష్టి సారించలేరని పేర్కొన్నారు. 2015 లో భారత ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని దాని వల్ల పిల్లలలో ఈ సమస్య చాలా వరకు మెరుగుదల కనిపిం చిందన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో, హాస్టల్స్ లో, అంగన్వాడి కేంద్రాలలో అల్ బెండజోల్ మాత్రలు అందుబాటులో ఉంటాయని, బయట పిల్లలకు తల్లిదండ్రులు అంగన్వాడి కేంద్రాలలోనే మాత్రలు తప్పకుండా ఇప్పించాలన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రం, పాఠశాలలకు ఏఎన్ఎం, అంగన్వాడి కార్యకర్త, ఆశా కార్యకర్త లను అనుసంధానం చేస్తున్నామని తెలిపారు. ఈ మాత్రల వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని తల్లిదం డ్రులలో ఈ మాత్రలపై ఇలాంటి అపోహలు అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె దావకాన వైద్యులు అరుణ్, మాధవి, రేణుక, మానస, పీహెచ్ఎన్, హెచ్ ఇ ఓ, హెల్త్ సూపర్వైజర్లు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు పరిపూర్ణ పౌష్టికాహారం తల్లిపాలతోనే సాధ్యమవుతుంది

**నెల్లికుదురుఆగస్టు7మేజర్ న్యూస్(సూర్య)**



పిల్లలకు పరిపూర్ణమైన పౌష్టికాహారం తల్లిపాలతోనే లభిస్తుందని అంగన్వాడి టీచర్లు అన్నారు.గురువారంమండలంలోని మదనతుర్తి వన్, దుర్గభవాని తండాలోని అంగన్వాడి సెంటర్లలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తల్లిపాలతో చిన్నారుల లోరోగనిరోధక శక్తిపెరుగుతుందని అన్నారు.పుట్టిన ప్రతి బిడ్డకు గంటలోపు తల్లి ముర్రుపాలు పట్టాలనిఎట్టి పరిస్థితులలోను డబ్బా పాలు పట్టకూడదని సూచించారు.పుట్టినప్పటి నుండి పూర్తిగా రెండుసంవత్సరాలు నిండే వరకుతలి ్లపాలు తప్పకుండా ఇవ్వాలని అన్నారు.ఈ కార్య్ర కమంలో అంగన్వాడి టీచరు ్లపుష్పలత, సరస్వతి,పద్మ, ఆయా శ్రీదేవి, సునీత గర్భిణీలు ,బాలింతలు, తల్లులుతదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

**పాలకుర్తి ఆగస్ట్ 07 మేజర్ న్యూస్ (సూర్య)**



పాలకుర్తి పట్టణ కేంద్రానికి చెందిన నారబోయిన యాదగిరి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబసభ్యులను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ పరామర్శించి 25 కిలోల బియ్యం, కూరగాయలు, నిత్యావసరాలను అందించారు.ఈ కార్యక్రమానికి సహకరించిన కామెల్ క్యూ సాఫ్టవేర్ కంపెనీ కి ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి జీడి హరీష్,కోశాధికారి ఒర్రె కుమారస్వామి మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి భవిష్య సేవా సమితి కృషి చేస్తుంది

**కమలాపూర్ ఆగస్టు 07 మేజర్ న్యూస్ సూర్య :-**

కమలాపూర్ మండలంలోని గుండేడు గ్రామంలో భవిష్య సేవా సంస్థ ఆధ్వర్యంలో దేవాలయాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ నాగపురి రాజు మాట్లాడుతూ గ్రామంలోని మడేలయ దేవాలయ ప్రహరీ, గేట్ ఆంజనేయస్వామి దేవాలయం ప్రహరి, దేవాలయ ఆవరణలోని గచ్చు నిర్మాణ పనులను 3,50,000 రూపాయల వెచ్చించి పనులు పూర్తి చేశామన్నారు. గ్రామస్తుల సమక్షంలో అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో గ్రామ అభివృద్ధి కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు భవిష్య సేవా సంస్థ ఆధ్వర్యంలో చేపడతామని తెలిపారు. ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందించిన నాగపురి రాజును మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మణరావు, మాజీ సర్పంచ్లు తిరుపతిరావు, లక్ష్మణరావు, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగ హామీలు అమలు చేయాలి



**మరిపెడ,ఆగస్టు 07,మేజర్ న్యూస్(సూర్య):ఎ**

నిరుద్యోగ హామీలను గుర్తు చేస్తూ బి ఆర్ ఎస్ వి ప్రత్యేక గూగుల్ స్కానర్ పోస్టర్ విడుదల.గురువారం భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఎన్నికల ముందు యువతను మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన యూత్ డిక్లరేషన్,420 హామీలు, జాబ్ క్యాలెండర్ వంటి హామీలు నేటికి కేవలం కాగితపు ప్రకటనలగానే మిగిలిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరును బహిర్గతం చేయడమే ఈ ప్రచార పోస్టర్ లక్ష్యం.దాదాపు సంవత్సరం కాలం గడుస్తున్నా ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు జల్లిన ప్రభుత్వం ఈరోజు నాటికి కూడా తన హామీలను అమలు చేయలేదని నేతలు విమర్శించారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పల్లా ప్రవీణ్ రెడ్డి, వల్లమల్ల కృష్ణా,బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల సతీష్, డోర్నకల్ నియోజకవర్గ సోషల్ మీడియా పట్ల వంశీ,బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

## సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**భీమదేవరపల్లి, ఆగస్టు 07(మేజర్ న్యూస్ సూర్య):**



ప్రజల్లో మమేకమై ప్రజాసమస్యలపై పోరాడుతున్న సీపీఐ 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆపార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద మహాసభల గోడపత్రికను స్థానిక సిపిఐ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. నాయకులు పోటీ పడి పనిచేయాలని సూచించారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నది కమ్యూనిస్టు పార్టీలేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంచాల రమాదేవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొంగల రామచంద్రా రెడ్డి, మండల కార్యదర్శి ఆదరి రమేష్, కుమారస్వామి, కిషన్, శ్రీను, బాలరాజు, సరిత తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ముందస్తు రాఖీ వేడుకలు

**తరిగొప్పుల ఆగస్టు 7 మేజర్ న్యూస్ సూర్య**

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రత్యేకగా రాఖీ వేడుకలను జరుపుకుంటున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ అన్నారు తరిగొప్పుల మండలంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నదా పాఠశాల తరిగొప్పులలో పాఠశాలలో గురువారం రోజున ముందస్తు రాఖీ వేడుకలు జరుపుకున్నారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి రవీందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సోదర సోదరీ భావాన్ని పెంపొందించాలని ఉద్దేశంతోనే పాఠశాలలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని నీకు నేను రక్ష నాకు నీవు రక్ష మనమందరం భారతదేశ దేశానికి రక్షణగా ఉండాలంటూ నినాదాలు ఇస్తూ విద్యార్థులకు దేశభక్తిని కలిగి ఉండాలని వారు సూచించారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



### అందరి సహకారంతోటే నులిపురుగుల

# నివారణ సాధ్యం !

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి వైద్యాధికారి డాక్టర్ కవిత





**దంతాలపల్లి ఆగస్టు07(సూర్య న్యూస్):**

ఈనెల 11వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల దినోత్సవం విజయవంతం చేయాలని, అందరి సహకారంతోనే నులిపుర ుగుల నివారణ సాధ్యమవుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కవిత అన్నారు ,ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ నులిపురుగుల నివారణ నరసింహుల పేట దంతాలపల్లి రెండు మండలాలలో 1 నుండి 19 సంవత్సరాలు వయసున్న 14,519 మంది పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్ ఇవ్వాలన్నారు .నులిపు రుగులు ఉన్న పిల్లల్లో తరచుగా కడుపునొప్పి అని చెప్పడం, ఆకలి మందగి ంచడం, చదువు పై శ్రద్ధ తగ్గడం, రక్తహీనత, బరువు తగ్గడం, ఎదుగుదల లేకపోవడం అనే లక్షణాలు కనిపిస్తాయని నులి పురుగులను తరిమేద్దాం - పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకుందాం వైద్యాధికారి కవిత అన్నారు. మండల అధికారులతోనే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయడం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్: సునీల్ రెడ్డి, ఎంపీడీవో :విజయ మేడం, ఎంపీఓ: అప్సర పాషా, ఎంఈఓ: శ్రీదేవి మేడం, నరసింహుల పేట మండల్ తహసిల్దార్ రమేష్ బాబు, ప్రిన్సిపాల్ ,స్కూల్ హెడ్మాస్టర్లు, హెల్త్ సూపర్వైజర్ మంగమ్మ , సుజాత, గ్రామ కార్యదర్శిలు, ఐసిడిఎస్: సూపర్వైజర్లు ,అంగన్వాడి టీచర్లు, పల్లె దావకాన సిస్టర్లు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొనడం జరిగినది.

## సీఐటీయు మండల మహాసభను జయప్రదం చేయండి

### సీఐటీయు మండల అధ్యక్షులు బస్వ రామచందర్

**దేవరుప్పుల ఆగస్టు 07 మేజర్ న్యూస్ (సూర్య):**

దేవరుప్పుల మండల కేంద్రంలోని ఎంఎన్ఆర్ గార్డెన్స్ లో నేడు నిర్వహించే సీఐటీయు మండల మహాసభను జయప్రదం చేయాలని సీఐటీయు మండల అధ్యక్షులు బస్వ రాంచందర్ కోరారు. ఈ సందర్భంగా పత్రిక సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ కార్మిక రంగాలు గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ భవన నిర్మాణరంగం కార్మికులు హమాలీ కార్మికులు ఆటో గూడ్స్ ట్రాలీ ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికులు అంగన్వాడీ ఆశా కార్యకర్తలు మధ్యాహ్న భోజన కార్మికులతోపాటు అనేక రంగాలకు సంబంధించిన కార్మికులు మండలంలోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహా సభ ప్రారంభానికి ముందు భారీ ర్యాలీ, కార్మికుల ప్రదర్శన మహాసభ ప్రాంగణం వరకు ఉంటుందని అన్నారు. మహాసభ అనంతరం సీఐటీయు మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. సీఐటీయు మండల మహాసభను విజయవంతం చేయాలని ఆయన మండల కార్మిక లోకానికి పిలుపునిచ్చారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా చేనేత దినోత్సవ వేడుకలు

**పెద్దవంగర ఆగస్టు 7 (సూర్య న్యూస్)**




పెద్దవంగర మండలంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేనేత కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు గురువారం జాతీయ చేనేత కార్మికుల దినోత్సవం సందర్భంగా మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో చేనేత కార్మికులను లయన్స్ క్లబ్ పెద్దవంగర సభ్యులు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి మల్లికార్జున చారి మాట్లాడుతూ చేనేత కార్మికుల యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ ప్రతి సంవత్సరం దేశంలో ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషకరమని, తొలిసారిగా 2015 ఆగస్టు 7న ప్రధాని నరేంద్ర మోడీ చెన్నైలో ప్రారంభించారని గుర్తు చేశారు. చేనేత కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకాలను ఇస్తూ వారికి అన్ని విధాల సంక్షేమ ఫలాలను అందించాలని కోరారు.అనంతరం జాతీయ గీతాన్ని అందించిన రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి,ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో చార్టెడ్ ప్రెసిడెంట్ ఏదునూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాపోలు శ్రీనివాస్, కోశాధికారి మధుసూదన్ రెడ్డి, సభ్యులు ముత్తినేని శ్రీనివాస్, మొర్రిగాడుదుల శ్రీనివాస్,గుల్లపల్లి సదానందం, గట్ల లక్ష్మీనారాయణ, సుభాష్ చంద్రబోస్, చేనేత కార్మికులు వెంకటనారాయణ సత్యనారాయణ వేముల రమేష్, గుండు శ్రీనివాస్ గుమ్మడవెల్లి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# చేనేత కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

**చేనేత కార్మికులకు విధిస్తున్న జియో ట్యాగ్ విధానాన్ని రద్దు చేయాలి**

**నిరుపేద చేనేతలకు వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయాలి**

**చేనేత కుటుంబాలు బలపడే విధంగా వడ్డీలేని రుణాలు ఇవ్వాలి**



**పాలకుర్తి ఆగస్ట్ 07 మేజర్ న్యూస్ (సూర్య)**

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పాలకుర్తి మండల,పట్టణ పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో పాలకుర్తి లోని గుడివాడ చౌరస్తా నుండి రాజీవ్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు చిలుకమారి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించగా, మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు మాచర్ల సారయ్య, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,తెలంగాణ చేనేత ఐక్య వేదిక ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ డాక్టర్ మేడారపు సుధాకర్ లు మాట్లాడుతూ శ్రమకు తగిన ఆదాయం లేకపోయిన పద్మశాలి, చేనేత కార్మికులు చేనేత పరిశ్రమను నమ్ముకుని జీవిస్తున్నారని వారిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకొని వడ్డీలేని రుణాలు, ప్రోత్సాహకాలు అందించాలని అన్నారు, చేనేత కార్మికులకు విధిస్తున్న జియో ట్యాగ్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, చేనేత సహకార సంఘాలకు ఎన్నికలను వెంటనే నిర్వహించాలని కోరారు, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శి పెనుగొండ రమేష్,జనగామ జిల్లా పోపా సహాయ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య లు మాట్లాడుతూ చేనేతలకు వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయాలని, ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల లో నిరుపేద చేనేత కుటుంబాలకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కూరపాటి సుదర్శన్,మండల పూర్వ అధ్యక్షుడు దేవసాని కృపాకర్, తొర్రూరు గ్రామ పూర్వ ఎంపీటీసీ చిదిరాల ధనుంజయ,మండల బీజేపీ కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్ ,కాటబత్తిని రమేష్, పెనుగొండ కిష్టయ్య, చిదురాల మార్క ండేయ, చిలుకమారి సోమేశ్వర్, ఉప్పలయ్య, పెనుగొండ వెంకటేశ్వర్లు, కాటబత్తిని సోమన్న, వరప్రసాద్,ఈగ శ్రీనివాస్,చిలుకమారి శ్రీధర్, కోట రామూర్తి, పోగు చిరంజీవి, కూరపాటి ఉప్పలయ్య, పెనుగొండ సోమనాథం, చిలుకమారి వెంకటేష్, శ్రీనివాస్, ఎనగందుల సత్తయ్య, చిలుకమరి సోమనర్సయ్య, కూరపాటి సోమయ్య, చిదురాల జగన్నాథం, కూరపాటి శ్రీనివాస్, రాపోలు గట్టయ్య, రాపోలు రాంబాబు, లక్ష్మణ్, వైట్ల శ్రీహరి, రాజు, చిదురాల వెంకన్న, గూడెల్లి ఉపేందర్ మరియు పాలకుర్తి మండల, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు, పద్మశాలి కుల భాందవులు పాల్గొన్నారు.

# ఒకవైపు హరితహారం మొక్కలు నాటడం

## మరోవైపు అభివృద్ధి పనుల పేరు చెట్టు కొట్టడం



**నడికుడ ఆగస్టు 7 మేజర్ న్యూస్ సూర్య**

పర్యావరణాన్ని కాపాడవలసిన అవసరం కోసం ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలను నాటాలని హరితహారం కార్యక్రమం పేరా ప్రభుత్వం అధికారులు రోడ్లకు ఇరువైపులా కాళీ ప్రదేశాలలో మొక్కల నాటడం వాటిని సంరక్షించేందుకు అవసరమైన నిధులను ఉపాధి హామీ పథకం కింద అందజేస్తుంది. ప్రభుత్వ అధికారుల ప్రజా ప్రతినిధులు ప్రతి సంవత్సరం చెట్టు నాటడం కార్యక్రమాన్ని పూర్తి చేస్తున్నారు. అవసరమైన మొక్కలను ఎండాకాలంలోనే నర్సరీలో పెంచుతున్నారు. మొక్కల నాటిన అనంతరం సంరక్షణ బాధ్యత తీసుకోకపోవడంతో కొన్ని మొక్కలు మధ్యలోనే చనిపోతున్నాయి. అయినప్పటికీ మండలంలోని కొన్ని గ్రామాల్లో హరితహారం పేరా నాటిన మొక్కలను చనిపోయినప్పటికీ బిల్లులు తీసుకున్నట్టు గతంలో ఆరోపణలు వస్తున్నాయి. నాటిన మొక్కలను జియో ట్యాగింగ్ చేయకపోవడం వాటికి నెంబర్లు వేయక పోవడం అవి ఉన్నాయో లేవో తెలియని పరిస్థితి కనిపిస్తుందని ఆరోపణలు వినవస్తున్నాయి. నాటిన మొక్కలు కరెంటు వైర్ల కింద ఉండడం అవి పెరిగే విద్యుత్ వైర్లకు తాకు తున్నాయని నెపంతో కొన్ని ప్రాంతాల్లో చెట్టు నరికేస్తున్నారు. ప్రధాన రహదారుల పెట్టిన మొక్కలను అవి ప్రమాదకరంగా ఉన్నాయని వాటి వల్ల శ్వాస కోసం ఇతర వ్యాధులు వస్తున్నాయని వాటిని తొలగించేందుకు కూడా ప్రభుత్వ నిధులను వినియోగించడం పలు విమర్శలకు తావిస్తోంది. నూతనంగా నిర్మిస్తున్న రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్టలు సైతం తొలగిస్తున్నారు.గతంలో మొక్కల నాటడం రికార్డులో ఉన్నాయని చెట్లు లేకుండా వాటికి బిల్లులు పొందా రాని సామాజిక తనిఖీలు భాగంగా అక్రమాలు జరిగాయని లేని చెట్లకు కూడా పేమెంట్ చేశారని సోషల్ ఆడిట్ బృందం తనికిలో బయటపడడం ఆ డబ్బులు రికవరీ కూడా రాయడం గమనార్హం. అభివృద్ధి పనుల నెపంతో చెట్లను నరికి వేస్తే ఒక చెట్టుకు బదులుగా మూడు చెట్లు ఇతర ప్రాంతాలలో నాటాలని నిబంధనల అమలుకు నోచుకోవడం లేదని ఆరోపణలు వినవస్తున్నాయి. ఇటీవల కాలంలో నూతనంగా నార్లాపూర్ నుండి పరకాల వరకు డబల్ రోడ్డు నిర్మాణం కోసం చెట్లను విరివిగా నరికడం అందుకు ప్రత్యామ్నాయంగా మరో ప్రాంతంలో చెట్లను పెంపకం జరిగినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదుఅని ఆరోపణ వస్తున్నాయి. చెట్ల నరికివేత కోసం వాల్టా చట్టం ప్రకారం ప్రతి ఒక్కరు విధిగా స్థానిక తాసిల్దార్ నుండి అనుమతి పత్రం పొందిన తరువాతనే చెట్లు నరకాలని నిబంధన ఉన్నప్పటికీ అది మండలంలో ఎక్కడ అమలు కావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పట్టించుకోవాల్సిన సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో నడికుడ మండలంలో చెట్లను నరకడం ట్రాక్టర్ల ద్వారా పట్టణాలకు తరలించి అమ్మకాలు జరుగుతున్నప్పటికీ పట్టించుకున్న వారు లేకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా ఉపాధి హామీ పథకంలో గతంలో చెట్లను నాటిన అవి ఉన్నాయో లేవో విచారణ జరపాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# పాత్రికేయ మిత్రునికి ఆర్థిక సహాయం అందించిన ప్రెస్ క్లబ్ సభ్యులు

**పెద్దవంగర, ఆగస్టు 7, (సూర్య న్యూస్)**



పూజించే చేతుల కన్నా సహాయం చేసే చేతులే మిన్న అని పెద్దవంగర ప్రెస్ క్లబ్ సభ్యులు అన్నారు. పెద్దవంగర మండలంలో పనిచేస్తున్న కిరణాలు రిపోర్టర్ గంట్లకుంట గ్రామానికి చెందిన చింతల ఐలయ్యకు గత కొంతకాలంగా బ్రెయిన్ లో కణితి ఉండడం వలన హాస్పిటల్లో చూయించుకొనగా ఆపరేషన్ చేయాలని డాక్టర్లు సూచించారు. ఆపరేషన్ ఖర్చు లక్షల్లో ఉంటుంది కాబట్టి ఆర్థిక స్తోమత లేక బాధపడుతుండగా తోటి పాత్రికేయ మిత్రుడైన చింతల ఐలయ్యకు పెద్దవంగర ప్రెస్ క్లబ్ సభ్యులు 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం అందించి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ సమాజంలో ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రతి విషయాన్ని సమాజానికి ఫలితం ఆశించకుండా చేరవేసేది పాత్రికేయులే కాబట్టి ఆపదలో ఉన్న పాత్రికేయ మిత్రుడు ఐలయ్యకు దాతలు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దవంగర ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కుమ్మరి రామ్మూర్తి, ఉపాధ్యక్షుడు రాయారపు రాజు ప్రధాన కార్యదర్శి తులసి వేణు కోశాధికారి జలగం శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు పల్లపు శ్రీనివాస్, సభ్యులు గుల్లపల్లి సదానందం, కందుల బుచ్చన్న, తాళ్లపల్లి మల్లేష్,గంగారపు మధు, పానుగోతు బాలాజీ, గుండెపూడి చైతన్య, సుధగాని యాకయ్య, తదితరులు ఉన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు అమోఘం

**పాలకుర్తి మండల విద్యాధికారి పోతుగంటి నర్సయ్య**

**లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ లయన్ కె. వెంకట్ రెడ్డి**

**పాలకుర్తి ఆగస్ట్ 07 మేజర్ న్యూస్ (సూర్య)**

లయన్స్ క్లబ్ సేవలు అమోఘమని పాలకుర్తి మండల విద్యాధికారి పోతుగంటి నర్సయ్య, లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ లయన్ కె. వెంకట్ రెడ్డి లు కొనియాడారు. గురువారం మండల కేంద్రంలోని సుధా హైస్కూల్లో లయన్స్ క్వెస్ట్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ లయన్ డాక్టర్ కె. సుభాష్ సౌజన్యంతో, ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి, లయన్స్ క్లబ్ మాజీ రీజియన్ చైర్మన్ రాపాక విజయ్ ఆధ్వర్యంలో లయన్స్ క్వెస్ట్ టీచర్స్ ట్రైనింగ్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి టీచర్లు పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా టీచర్లకు హైదరాబాదు నుండి వచ్చిన లయన్ కె.రేణుక ట్రైనింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వెంకట్ రెడ్డి,నర్సయ్య లు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులన్నారు. బాధ్యతాయుతమైన పౌరులను తయారు చేయడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ పనిచేస్తుందన్నారు. ఈ క్రమంలోనే టీచర్లకు ట్రైనింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. నేటి యువత మత్తు పదార్థాలకు బానిసై బంగారు లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల స్థాయిలోనే వారికి జీవిత పాఠాలు నేర్పించాల్సిన బాధ్యత టీచర్లదేనన్నారు. ఇలాంటి ట్రైనింగ్ క్యాంపులను టీచర్లు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ పుస్కూరి రమేష్, టీచర్లు సతీష్, విజయ, దిలీప్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.





## అంబేద్కర్ నగర్ టి ఎన్ జి ఓ ఎస్ కాలనీ లోని పోచమ్మ తల్లి దేవాలయంలో మూడవ వార్షిక కళ్యాణోత్సవం



**జనగామ టౌన్ జులై 8 మేజర్ న్యూస్ సూర్య**

అంబేద్కర్ నగర్ టి ఎన్ జి ఓ ఎస్ కాలనీ లోని పోచమ్మ తల్లి దేవాలయంలో మూడవ వార్షిక కళ్యాణోత్సవం తేదీ 10/08/2025 రోజున జరుపబడుచున్న సందర్భంగా ఈరోజు దేవస్థాన కమిటీ సభ్యులు రాజనరసయ్య కొత్త విజయ్ పాల్ రెడ్డి బికు నాయక్ మరియు పోచమ్మ తల్లి ఉత్సవ కమిటీ మహిళా కన్వీనర్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ మరియు స్థానికులు సుజాత, మేఘమాల లక్ష్మి సమ్మక్క మానస అందరూ కలిసి పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ ఎమ్మెల్యే తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగినది అలాగే అమ్మవారి ఆశీస్సులతో త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి త్వరగా రావాలని దేవుని కోరుకుంటూ పరామర్శించడం జరిగింది

## రేషన్ కార్డుతో ప్రతి పేదవాడి కి మూడు పూటలా అన్నం పెట్టే కల నెరవేరుతుంది

**.....డిసిసి ఉపాధ్యక్షులుబాలాజీ నాయక్**



**నెల్లికుదురుఆగస్టు7మేజర్ న్యూస్(సూర్య)**

రేషన్ కార్డుతో ప్రతి పేదవాడికి మూడు పూటలా అన్నంపెట్టే కాంగ్రెస్ పార్టీ కల నెరవేరుతుందనిడిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. గురువారంమండలంలోని రత్తిరాంతండాలో గ్రామ శాఖ అధ్యక్షులుసురేష్ నాయక్ ఆధ్వర్యంలోరేషన్ కార్డులో పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాడిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ హాజరై పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూగత ప్రభుత్వంలోరేషన్ పంపిణీలో సన్న బియ్యం ఇవ్వలేదని,ఏ ఒక్క రేషన్ కార్డు పంపిణీ చేయలేదని అన్నారు.ప్రజలకు ప్రభుత్వం నుండిఏ పథకం అందాలన్నా రేషన్ కార్డు తప్పనిసరి అనికాంగ్రెస్ ప్రభుత్వంపేదలపక్షాన నిలబడి రేషన్ కార్డులు పంపిణీచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలోడైరెక్టర్ భాస్కర్ నాయక్, మోహన్ నాయక్,దేశిరాం,మహేష్, మోహన్, దేవేందర్,వెంకన్న,రమేష్,చిన్న నెహ్రూ,గోపి, వెంకన్న, ఇందు, రమేష్,డీలర్ శంకర్, రాజేందర్,రామ్ సింగ్,బొజ్జ్య,శంకర్ లక్ష్మణ్ సతీష్,రంగా, సిద్దునాయక్,బాసు,మహిళలు కాంగ్రెస్ పార్టినాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగులపై అవగాహన సదస్సు

**పెద్దవంగర, ఆగస్టు 7, (సూర్య న్యూస్)**

ప్రతి పిలగాడికి నులిపురుగు మందులను తప్పక వేయించాలని ఎంపీడీవో వేణుమాధవ్ అన్నారు. గురువారం పెద్దవంగర మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఏర్పాటుచేసిన నులిపురుగులపై అవగాహన సదస్సు కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో మాట్లాడుతూ 1- 19 సంవత్సరాలలోపు పిల్లలందరికీ టాబ్లెట్లను నులి పురుగు నివారణకు తప్పకుండా వేయించాలని, నెలలు నిండిన పిల్లల నుండి రెండు సంవత్సరాల పిల్లలకు సగం టాబ్లెట్ ను నీళ్లలో ,2-19 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పూర్తి టాబ్లెట్ ను వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మానస, ఎంఈఓ బుదారపు శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభ, ఎమ్ ఎల్ హెచ్ పి, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం అంటే చేతల ప్రభుత్వం అని నిరూపించాం

**ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం.**
**13 మంది ఇందిరమ్మ లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ.**
**వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు ఖాయం.**
**ఇనుగుర్తి మండల కాంగ్రెస్ నాయకులు.**



**ఇనుగుర్తి, ఆగస్టు 07, మేజర్ న్యూస్ (సూర్య):**

కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మాటల ప్రభుత్వం కాదని ఇది చేతుల ప్రభుత్వమని మండల కాంగ్రెస్ నాయకులు గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఇనుగుర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తుందని ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు,ఉచిత విద్యుత్తు, 500లకు వంట గ్యాస్, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత సన్న బియ్యం వంటి పథకాలను ప్రజలందరికీ అందిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందించే పథకాలను చూసి ప్రతిపక్ష పార్టీల నాయకులు ఓర్వలేకపోతున్నారని అన్నారు. 13 మంది ఇందిరమ్మ లబ్ధిదారుల ఒక్కొక్క ఖాతాలో లక్ష రూపాయల నగదు జమ అయినట్లు తెలిపారు. వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గంజి శ్రీనివాస్ రెడ్డి,బైరు అశోక్, మలిశెట్టి శ్యామ్, దేవులపల్లి వెంకన్న, సూర్య నాయక్, ఎండి సలీం, మహంకాళి సలీం, ప్రభాకర్,లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులకు కొత్త పెన్షన్లు ఎప్పుడు..?

## -సదరం ఉన్నా ఉపయోగం లేదు...?
## -పెన్షన్ల కోసం వికలాంగులు,వృద్ధుల నిరీక్షణ.

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 7.**

మండలంలో కొత్త పెన్షన్ల కోసం అర్హులకు ఎదురు చూపులు తప్పడం లేదని కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం పేరుతో విడుదల చేసిన మేనిఫెస్టోలో రూ.రెండు వేలు నెలవారీ పింఛన్ తీసుకుంటున్న వారికి రూ.నాలుగు వేలు, దివ్యాంగుల పింఛన్ రూ.ఆరు వేలకు పెంచుతామని హామీ ఇచ్చి,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18నెలలు దాటినా కొత్త పెన్షన్ అమలు చెయ్యడం లేదని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో పెన్షన్ దరఖాస్తులు కుప్పలు, తెప్పలుగా పేరుకుపోయినట్లు తెలుస్తుందన్నారు.గత ఐదేళు ్లగా కొత్త పెన్షన్ శాంక్షన్ లేకపోవడంతో వేల సంఖ్యలో అర్హులు కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారన్నారు.జిల్లాలో ఇప్పటికే వైద్య శాఖ అధికారులు పదుల సంఖ్యలో సదరం క్యాంపులు నిర్వహించి,అర్హులైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు మంజూరు చేశారని,సదరం సర్టిఫికెట్ ఉన్నా కొత్త పెన్షన్ అమలు కాకపోవడంతో దివ్యాంగులు తీవ్ర నిరాశలో ఉన్నారన్నారు.అక్కడి సూర్యుడు ఇక్కడ పొడిచినా పెన్షన్ పెంచి ఇస్తామని ప్రకటించడంలో అర్హులైన వారిలో ఆశలు రేపాయి. కానీ అధికారంలోకి వచ్చి 18నెలలు దాటినా పెన్షన్ పెంచలేదు.వృద్ధులు, ఒంటరివాళ్లు, దివ్యాంగులు, కల్లు గీత కార్మికులు, బోదకాలు ఉన్నవారు, డయాలసిస్ పేషంట్స్, బీడీ కార్మికులు, సింగిల్ ఉమెన్స్, హెచ్ఐవి పేషెంట్స్ తదితరులు కొత్త పెన్షన్ల కోసం ఎదురు చూపులు తప్పడం లేదని ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హత కలిగిన వారందరికీ కొత్త పెన్షన్లను మంజూరు చెయ్యాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ఢిల్లీలో బిసి ధర్నాలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఆగస్టు 7.**




బిసి రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఢిల్లీ జంతర్ మంతర్ లో ధర్నా చేపట్టింది.ధర్నాలో భాగంగా మూడో రోజు బిసిల 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని రాష్ట్రపతి కి వినతిపత్రం అందించేందుకు ఢిల్లీ చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య,సోసైటీ మూల మధుకర్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్,మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్నీ బీసీ సామాజిక వర్గాల భవిష్యత్ కొరకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని,ఈ బిల్లును ఆమోదించాలని రాష్ట్రపతిని కోరుతున్నమన్నారు.బీసీ రిజర్వేషన్ బిల్లును అమోదించే వరకు కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ అంశాన్ని బిజెపి పట్టించుకోవడం లేదని బీసీ రిజర్వేషన్లకు బిజెపి పార్టీ వ్యతిరేకమనే విషయం అర్థమవుతుందని కోరం కనకయ్య అన్నారు.

# నిజాలు, రాస్తే పత్రికలపై ..నీందేలా ...?

- పత్రికలను,పాత్రికేయులనే బ్లాక్ మెయిల్ చేస్తున్న వైనం
- అంగన్వాడి సెంటర్లను వదిలి సూపర్వైజర్ భజన
- ఆగస్టు1న బదిలీ అయిన సూపర్వైజర్ సుధా
- సూపర్వైజర్ ను ఇక్కడే ఉంచాలనే ఆర్భాటంలో ఆంతర్యం ఏంటి...?





PROCEEDING OF THE CHILD DEV.PROJECT OFFICER, ICDS PROJECT MARIPEDA

ORDER:

The above supervisors are here by instructed to take over the charge of newly allotted sectors immediately and monitor the functioning of Anganwadi Centers in these sectors and submit the reports of concerned sectors regularly to this office without fail.

Child Dev.Project Officer, ICDS Project, Maripeda Mahabubabad Dist.

To, The individuals.
Copy submitted to the District Welfare Officer, WCD&SC, Mahabubabad for favour of information

**దంతాలపల్లి,ఆగస్టు 7 (సూర్య న్యూస్):** దంతాలపల్లి మండల పెద్దముప్పారం సెక్టార్లకు సూపర్వైజర్ గా విధులు నిర్వహించిన సుధా అంగన్వాడి సిబ్బందిని పలు రకాలుగా ఇబ్బందులకు గురిచేసి ఆత్మహత్యలే శరణ్యం అనే పరిస్థితికి తీసుకురావడంతో పత్రికా విలేకరులకు తెలియజేయడంతో పలు పత్రికలు పలు కథనాలు రాయడంతో జిల్లా అధికారులు బిడబ్ల్యూఓ శిరీష ఆదేశాల మేరకు సిడిపిఓ ఎల్లమ్మ విచారణ చేపట్టి పలువురు ఆమె వల్ల మానసిక క్షోభకు గురయ్యామని,మాకు ఆమె వల్ల ఆత్మహత్య శరణ్యమని,ఆమె ఉంటే మాకు చావులే తప్ప మరేది లేదు అని మాకొద్దు సూపర్వైజర్ అని రాతపూర్వకంగా రాసి ఇవ్వడంతో ఈనెల 1 న అధికారులు ఆమెను బదిలీ చేస్తున్నట్లు ఆర్డర్ ను ఇష్యూ చేయడం జరిగింది.ఇంత జరిగిన కూడా సూపర్వైజర్స్ సుధా ఎత్తుగడలు రాజకీయాలు చేస్తూ కొంతమంది టీచర్లను అంగన్వాడి సెంటర్లను ఆయాలకు వదిలిపెట్టి రెండు మూడు రోజుల నుండి కలెక్టర్ డీడబ్ల్యూ,సిడిపిఓ ఆఫీసు చుట్టూ తిప్పుతూ, నన్ను ఇక్కడే ఉంచేలా చేయాలని వారితో మీటింగ్లు పెడుతూ రాజకీయం చేస్తున్నది,అంగన్వాడి సెంటర్లలో పిల్లలను ఆయాలకు వదిలేసి సూపర్వైజర్ భజన చేస్తూ ప్రెస్ మీట్ లో పాల్గొంటూ బదిలీ అయిన సూపర్వైజర్ కు వత్తాసు పలుకుతున్న అంగన్వాడి టీచర్ల పైన తక్షణమే చర్య తీసుకోవాలని ఆయా సెంటర్లను తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు, కొంతమంది టీచర్లకు ఇష్టాను సారంగా సెలవులు ఇచ్చి వాళ్ళని తొత్తులుగా ఉంచుకొని ఆమె ఇష్టానుసారంగా ఉద్యోగం నిర్వహించిన సూపర్వైజర్ కు వంత పాడుతున్న కొంతమంది టీచర్లు నిజాలు నిజాలు రాసిన పత్రికల పైనే ఫిర్యాదులు చేయించి పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నారు.ఇలా చేస్తే పత్రికలు ప్రజలు,ప్రజాస్వామికవాదులు సమాజం సహించదని,వారం రోజుల క్రితం బదిలీ అయిన సూపర్వైజర్ సుధా కు దంతాలపల్లి మండలంలో ఏం పని అత్యవసర సమావేశాలకు కారణమేంటి? అంగన్వాడి సెంటర్ ను వదిలి సూపర్వైజర్ భజన చేస్తూ,తిరగడానికి కారణం ఏంటి ?ఎన్ని రోజుల నుంచి ఎంతమంది టీచర్లు అంగన్వాడి సెంటర్ లను వదిలారు ? సమగ్ర విచారణ జరిపించి వారిపై చర్య తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# జనగామ శాసనసభ్యులు గౌరవ పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో మంజూరు

జనగామ టౌన్ జూలై 7 మేజర్ న్యూస్ సూర్య



ఈరోజు జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇల్లు 13వ వార్డ్ లో తిప్పారపు స్వప్న అనిల్ అనే లబ్ధిదారులు ఈరోజు ముగ్గు పోయడం జరిగింది ఈ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుగుల నర్సింహులు మరియు పట్టణ యువజన నాయకులు ఉడుగుల సాగర్ తదితరులు పాల్గొన్నారు

# మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా ఇంటింటికి బిజెపి.



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఆగస్టు 7.** బయ్యారం మండల కేంద్రంలోని 28 బూతులకుగాను మండల ఉపాధ్యక్షురాలు నద్దునూరి మంగమ్మ, 29 బూతులో ఓబిసి మండల అధ్యక్షులు కురియాల చంద్రయ్య మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.గ్రామాలలో బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు.ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడుతో కలిసి డోర్ స్టిక్కర్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల బిజెపి అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి,మహిళా సాధికారిత, రైతుల సంక్షేమం కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి పనులను వారికి ప్రజలలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



# “దేశానికి, ధర్మానికి రక్షగా నిలుద్దాం”

- విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వైభవంగా రక్షాబంధన్ ఉత్సవం..

-నేను మీకు రక్ష, మీరు నాకు రక్ష, మనం దేశానికి ధర్మానికి రక్షగా నిలుద్దాం -డా. మోహనకృష్ణ భార్గవ

**జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఆగస్టు 07):-** జనగామ జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అన్నా చెల్లెలు, అక్కా తమ్ముల ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు వెల్లివిరిసే విధంగా, సమాజం పట్ల, ధర్మం పట్ల తమ బాధ్యతలను గుర్తు చేసే విధంగా రక్షాబంధన్ ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని పురుషులకు రక్షాబంధన నిర్వహించారు. సామూహికంగా మంగళహారతులు పట్టారు. అనంతరం తీపి మిఠాయి పంచుకున్నారు. అనంతరం 'నేను మీకు రక్ష, మీరు నాకు రక్ష, మనందరం దేశానికి, ధర్మానికి, సమాజానికి రక్షణగా నిలుద్దాం' అంటూ సంకల్పం చేసారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ సమాజమే మన కుటుంబంగా భావించి ప్రతీ స్త్రీలో మాతృమూర్తిని, సోదరిని చూసుకోవాలని తద్వారా పరస్పర అనుబంధం, విలువలతో కూడిన సమాజాన్ని నిర్మాణం చేయగలమని, మన బాధ్యత పెరుగుతుందని అన్నారు. లవ్ జీహాద్ వంటి కుట్రల్లో చిక్కకుండా మన ఆడపడుచులను కాపాడుకోవాలన్నారు. ప్రస్తుత కాలంలో మహిళలు ఎదుర్కుంటున్న సమస్యల నివారణకు మనవంతు బాధ్యతగా కృషిచేయాలన్నారు. యువతలు మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని, కట్టు బొట్టు మాట, గుడి బడి నుండే మార్పు మొదలవ్వాలని, అందుకోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుర్గా వాహిని కన్వీనర్ బొల్లు ఝాన్సీ, విశ్వహిందూ పరిషత్ మాతృ మండలి సభ్యులు గజ్జెల అలివేలు, జక్కా జ్యోతి, ఇందిర, మంజుల, కవిత, సుజాత, శ్రీవాణి తదితర మహిళలు పాల్గొనగా విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పాశం శ్రీశైలం, బచ్చు బాలనారాయణ, కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, యెలసాని రాంబాబు, పట్టణ అధ్యక్షులు అంబటి బాలరాజు, ఉపాధ్యక్షులు తాడూరి సంతోష్ రాజ్, సుల్తాన్ శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కుందారపు బైరునాథ్, రాజేశ్వర్ భార్గవ, పోచన్న, యాదగిరి రెడ్డి, భజరంగ్ దల్ అనిల్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు...



**కేసముద్రం, ఆగస్టు 7:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను గురువారం న్యూఢిల్లీలోని భారత పార్లమెంటు వద్ద, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ తోడుగా కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం రేవంత్ రెడ్డిని, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన వారిలో ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, సీనియర్ నాయకులు బండారు దయాకర్, నెల్లికుదురు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసలయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టం రాము,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

# గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి..

## సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి...

**కేసముద్రం,ఆగస్టు 7:**



గర్భిణీ స్త్రీలు,బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని కేసముద్రం సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం కేసముద్రంమున్సిపాలిటీ పరిధి అమీనాపురం లోని అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం, సామూహిక సీమంతం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ సూపర్ వైజర్ ప్రేమ జ్యోతి, కేసముద్రం సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలని, వైద్యుల సలహాలు సూచనలు పాటిస్తూ శారీరక శ్రమ ఉండేలా వాకింగ్ ,సొంత పనులు కొంతమేర చేస్తే సాధారణ ప్రసవం అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. పుట్టిన పిల్లలకు ప్రసవం అయిన గంటలోపే తల్లి పాలు ఇవ్వడం వలన పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. పుట్టిన పాపకు తల్లి పడుకొని పాలను ఇవ్వకుండా కూర్చొని ఇవ్వాలని,సకాలంలో టీకాలు వేయించాలని అన్నారు. అంగన్వాడి సెంటర్లలో ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకొని బాలల సంరక్షణ చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్ సింగని ప్రభాకర్, అంగన్వాడీ టీచర్స్ బానోత్ జ్యోతి,సుజాత, తిమ్మంపేట సబ్ సెంటర్ ఎంఎల్ హెచ్ పి ప్రత్యూష,ఆయాలు రాదా, వెంకటమ్మ, ఏఎన్ఎం యాకమ్మ,ఆశా వర్కర్ శీనమ్మ,గర్భిణీ స్త్రీలు ,పిల్లలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం...

**కేసముద్రం, ఆగస్టు 7:**



కేసముద్రం మండల పద్మశాలి సంఘం భవనంలో గురువారం జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. పద్మశాలీలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని, అన్ని రాజకీయ పార్టీలు సైతం రాబోయే ఎన్నికలలో పద్మశాలీలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి కాముని కుమారస్వామి, కోశాధికారి బొద్దుల సురేందర్, కుల భాందవులు సామల నరసయ్య,బొద్దుల జనార్ధన్, గుల్లేపెల్లి రాజేష్ , గుంటుక రాజేందర్, రాపాక కుమారస్వామి,ఆమంచి వెంకన్న ,రుద్ర శ్రీకాంత్, అనుమాండ్ల సమ్మయ్య, మిడతనపెల్లి ప్రకాష్, చిట్యాల వీరన్న ,మాధ కుమార్, రాజు ,దాసరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నార్కోటిక్ స్నైపర్ డాగ్ తో ముమ్మరంగా పోలీస్ ల తనిఖీలు...



**గోవిందరావుపేట, ఆగస్టు 7 (మేజర్ న్యూస్ సూర్య)**
డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని పస్రా ఎస్సై అచ్చ కమలాకర్ అన్నారు. ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు, పస్రా సీఐ పి దయాకర్ సూచనల మేరకు ములుగు జిల్లా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడం పోలీసుల లక్ష్యంగా గురువారం గోవిందరావుపేటలో స్థానిక ఎస్సై కమలాకర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ తో బస్టాండు, చౌరస్తా, కిరాణం షాప్, పరిసర ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ హత్యలు దోపిడీల చిక్కుముడులను విప్పడానికి గంజాయి, డ్రగ్స్ ను, పేలుడు పదార్థాలను పసిగట్టి పట్టించడం జరుగుతుందన్నారు. ఇవి మామూలు డాగ్స్ కాదని, పోలీసుల అవసరాలకు తగ్గట్టు వీటిని ఉపయోగించడం జరుగుతుందన్నారు. నిత్యం ప్రతిరోజు మండలంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంత యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలుపాలని. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పస్రా ఎస్సై కమలాకర్ వివరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి.

**ఆత్మకూరు అరెస్ట్ 07, మేజర్ న్యూస్ (సూర్య):**
ఈరోజు ఆత్మకూర్ మండల పరిధిలోని పెంచికలపేట గ్రామంలో శక్తి కేంద్రం ఇన్చార్జ్ సముద్రాల రవి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించిన "ఇంటింటికి బిజెపి - ప్రతి గడప గడపకి బూత్ అధ్యక్షుడు" 'మహా సంపర్క్ అభియాన్' కార్యక్రమం నిర్వహణలో భాగంగా

లిగ్రామీణ వికాసం బిజెపితొనే సాధ్యం అనే నినాదంతో గడప గడపకు వెళ్లి 11 ఏళ్ల మోదీ పాలనలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో మార్పురాలే, బతుకులు మారలే అని, కాంగ్రెస్, బిఆరెస్ దొందూ దొందే అని, అవినీతికి కంచుకోట కాంగ్రెస్, అవినీతిపై కట్టిన కోట బీఆరెస్ అని, స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాసిన కాంగ్రెస్. తమ పదవికాలం ముగిసినా కూడా ఇంకా పెండింగ్ బిల్లుల కోసం నిరీక్షిస్తున్న సర్పంచులు. కాంగ్రెస్ నాయకుల అనుచరులకే ఇందిరమ్మ ఇళ్ళు,, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులలో కూడా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన నిధులు కౌలు రైతులకు రైతు భరోసా లేకపోవడంతో అన్నదాతల అష్టకష్టాలు. మహిళలకు 2500/- ఆర్థిక సాయం, ఉచిత స్కూటీలు, కళ్యాణలక్ష్మి తులం బంగారం కోసం ఆడబిడ్డల ఎదురుచూపులు. గ్రామీణ అభివృద్ధిని గాలికొదిలేసిన కాంగ్రెస్ అని ఆయన అన్నారు.

సాగు చేసే రైతు బాగు కోరుతూ 31.2 లక్షల మందికి పెట్టుబడి సాయం 6000 రూపాయలు అందిచింది బిజెపి కేంద్ర ప్రభుత్వం. అన్నదాతపై ఎరువుల భారం తీరుస్తూ 40,000/- కోట్ల సబ్సిడీలు అంధిచిన బిజెపి. పండించిన ప్రతి గింజను కొంటూ వరి ధాన్య సేకరణపై 11ఏళ్లలో రూ. 1.5 లక్షల కోట్లు వెచ్చిచింది అన్నారు. అంత్యోదయ లక్ష్యంతో 5.67 లక్షల కుటుంబాలకు చెందిన 1.9 కోట్ల మంది లబ్దిదారులకు ఉచిత బియ్యం పంపిణీ చేసి అందరి ఆకలి తీర్చింది . గ్రామీణ జీవనోపాధి మెరుగుపర్చడం కోసం 56 లక్షల మందికి పని కల్పించి 22,000/- కోట్లు వెచ్చించింది బిజెపి. స్త్రీలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు అవసరం, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి కీలక నిర్ణయాలతో సాకారమైన మహిళా సాధికారత. గ్రామభివృద్ధి విషయంలో మహాత్మా గాంధీ ఆశయాలు నెరవేరాలన్న.. మోదీ సంకల్పం సాకారం కావాలన్న.. అంకితభావం ఉన్న నాయకుడు ఉండాలి. చిత్తశుద్ధితో పని చేయగలగాలి. ఈ లక్షణాలు ఉన్న వారినే ఎంపిక చేసి బిజెపి బలపరుస్తోంది. బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించి, మీ గ్రామం అభివృద్ధికి తొడ్పాటు అందించాలని అన్నారు.